

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## బుచ్చి మున్సిపాల్టీకోసం ఎమ్మెల్యే కృషి అభినందనీయం
## చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా మురళీ



**బుచ్చి సెప్టెంబర్ 24 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం పట్టణ అభివృద్ధి కోసం శాసనసభలో గళమెత్తిన ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డికి చైర్ పర్సన్ మోర్ల సుప్రజా మురళీ ప్రత్యేకంగాధన్యవాదాలు తెలిపారు. గ్రేడ్ 2 మున్సి ఫాల్టీ హోదా పొందిన బుచ్చిరెడ్డిపాళెం పట్టణంలోని కమ్యూనిటి హెల్త్ సెంటర్‌లోని గైనకాలజి వార్డు,పురుషులు మరియు మహిళల వార్డు నిర్మాణాలకు సంబందించి 3 కోట్లు 24 లక్షలు కావాలని శాసనసభలో ప్రస్తావించిన కోవూరు శాసనసభ్యు రాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డికి బుచ్చి పట్టణ ప్రజానీకం తరపున ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని బుచ్చిరెడ్డిపాలెం పట్టణ అభివృద్ధి కోసం పాటు పడుతున్న ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి,ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డికి ఆమె ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు.

## పారిశుద్ధ్య కార్మికుల కోసం ప్రత్యేక ఉచిత వైద్య శిబిరం కమిషనర్ , హెల్త్ ఆఫీసర్



**నెల్లూరు కార్పొరేషన్, సెప్టెంబర్ 24,ప్రభాతవార్త:** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని పారిశుద్ధ్య కార్మికుల కోసం ప్రత్యేక ఉచిత వైద్య శిబిరాలను కార్పొరేషన్ కార్యాలయం ప్రాంగణంతోపాటు 10 అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్లలో ఏర్పాటు చేశారు. స్థానిక డైకస్ రోడ్డులోని అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ నిర్వహిస్తున్న వైద్య శిబిరాన్ని నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ బుధవారం పర్యవేక్షించారు. శిబిరంలో కార్మికులకు అందిస్తున్న వైద్య సేవలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో భాగంగా కార్పొరేషన్ కార్యాలయం ప్రాంగణంతో పాటు నగర వ్యాప్తంగా ఉన్న అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్లలో ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నారని తెలిపారు. సఫాయిమిత్ర సురక్ష శివిర్ మెడికల్ క్యాంపులను నగరపాలక సంస్థ లో పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వైద్య సేవలు పొందే కార్మికులందరికీ ఉచితంగా వైద్య పరీక్షలు, మందులు, ఆహారాన్ని అందిస్తున్నామని కమిషనర్ తెలియజేశారు.నెల్లూరు నగరపాలక సంస్థ ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కనకాద్రి, మలేరియా విభాగం అధికారి జిజియా బాయి, అర్బన్ హెల్త్ సెంటర్ల వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## దొరికిన మోటార్ సైకిళ్లు





**కోవూరు సెప్టెంబర్ 24 ప్రభాతవార్త** జల్సాలకు బానిసైన ఓ ముగ్గురు యువకులు బైక్ కనబ డితేచాలు దొంగతనం చేయడం పరిపాటిగా మారింది. ఈ నేపథ్యంలో బుధవారం మధ్యాహ్నం వై ఓబులాదర్స్ షేక్ సుహానా బాబు భవాని గోవిందలు జాతీయ రహదారి టాటా షోరూం ప్రాంతంలో అనుమానంగా తిరుగుతుండగా వారిని అదుపులో తీసుకుని కోవూరు సిఐ వి సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో వారిని విచారించగా వారి వద్ద నుంచి తొమ్మిది లక్షలు విలువ చేసే పది మోటర్ సైకిల్ ను స్వాధీనం చేసుకున్నారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో రూరల్ డిఎస్పి ఘట్టమనేని శ్రీనివాస్ మాట్లాడుతూ నెల్లూరు జిల్లా ఎస్పీ డాక్టర్ అజిత వేజెండ్ల ఆదేశాల మేరకు తన పర్యవేక్షణలో కోవూరు సిఐ సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో క్రైమ్ పార్టీ బృందం ఈ కేసులో ప్రత్యేక ప్రతిభ కనబరిచారు అన్నారు నిందితులు ముగ్గురు కోవూరు పోలీస్ స్టేషన్ ఇందుకూరుపేట పోలీస్ స్టేషన్ నెల్లూరు రూరల్ పోలీస్ స్టేషన్ బుచ్చి పొదలకూరు ఉదయగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో 10 మోటార్ సైకిల్ ను దొంగలించినట్లు విచారణలో వెల్లడిందన్నారు ఈ కేసులో ప్రతిభ కనబరిచిన ఏఎస్ఐ సత్యనారాయణ హెడ్ కానిస్టేబుల్ అబ్దుల్ రషీద్ పోలీసులు మధు సునీల్ శివకృష్ణ లను అభినందిస్తూ ఎస్పీ ఆదేశాల మేరకు వారికి ప్రత్యేక రివార్డుల కొరకు పంపడం జరిగిందన్నారు ఈ సందర్భంగా సిఐను క్రైమ్ పార్టీ బృందాన్ని డిఎస్పి ప్రత్యేకంగా అభినందించారు

## సోమశిల నీటిమట్టం



అనంతసాగరం,సెప్టెంబరు24,ప్రభాతవార్త: మండలంలోని సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి బుధవారం సాయంత్రానికి 21806క్యూసెక్కుల వంతునవరద ప్రవాహం నమోదైంది. జలాశయం పూర్తిసామర్థ్యం 78 టిఎంసిలు కాగా ప్రస్తుతం జలాశయం లో 72.337టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎస్‌ఎఫ్‌సికి 250, ఎన్‌ఎఫ్‌సికి 250, పెన్నా డెల్టాకు 0, కండలేరు వరద కాలువకు 0 క్యూసెక్కులు వంతున నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం99.807మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

# జీఎస్టీ 2.0తో పేద, మధ్యతరగతి వర్గాలకు ఎంతో మేలు

### - ఇది ఒక పొదుపు పండుగ - జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల



**నెల్లూరు కలెక్టరేట్, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీఎస్టీ 2.0తో పేద, మధ్య తరగతి వర్గాలకు ఎంతో మేలు చేకూరనుందని, ఇది ఒక పొదుపు పండుగ అని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లోని ఎస్‌ఆర్ శంకరన్ వీసీ హాలులో జీఎస్టీ 2.0 సంస్కరణపై జాయింట్ కమిషనర్ కిరణ్‌కుమార్‌తో కలిసి కలెక్టర్ పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల మాట్లాడుతూ జీఎస్టీ 2.0 వ్యవసాయం, పారిశ్రామిక, భవన నిర్మాణం, విద్యారంగం, వర్తక రంగాలకు ఎంతో ఊతమిస్తుందన్నారు. ప్రజలు వినియోగించే నిత్యావసరాలు, మెడిసిన్, వ్యసాయ పరికరాలు, భవన నిర్మాణ సామాగ్రి, ఆటోమ్కొబెల్ రంగాల్లోని ఉత్పత్తులపై భారీగా జీఎస్టీ తగ్గిందన్నారు. దీంతో ధరలు తగ్గి అన్నివర్గాల ప్రజలకు ఆర్థికంగా ప్రయోజనం కలుగుతుందన్నారు. ప్రధానంగా సిమెంటు ధరలపై జీఎస్టీ 28శాతం నుంచి 18శాతానికి తగ్గడంతో భవన నిర్మాణ రంగం బలోపేతమవు తందన్నారు. నిత్యావసరాలు పూర్తిగా ప్రజలకు అందుబాటు ధరల్లో లభ్యమవుతాయన్నారు. విద్యార్థులకు అవసరమయ్యే పుస్తకాలు, నోట్ పుస్తకాలు, పెన్నులు ఇతర సామాగ్రిపై జీఎస్టీ తగ్గడంతో తల్లిదండ్రులకు ఊరట కలుగుతుందన్నారు. ఇలా అన్నిరకాలకు జీఎస్టీ 2.0తో ప్రయోజనాలు మెండుగా ఉన్నట్లు కలెక్టర్ వివరించారు.రాష్ట్రంలో 8వేల కోట్ల రూపాయల మేర ప్రజలకు లబ్ది చేకూరనున్నట్లు చెప్పారు. జీఎస్టీ 2.0 సంస్కరణలతో స్వదేశీ వస్తువుల ఉత్పత్తి, వినియోగం పెరుగుతుందని, తద్వారా ప్రభుత్వానికి ఆదాయం సమకూరి సుస్థిర అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు.

**- ప్రతి ఇంటికి జీఎస్టీ ఫలాలు చేరేలా నెల రోజుల పాటు అవగాహన కార్యక్రమాలు : కలెక్టర్**

జిల్లాలోని ప్రజలందరికి జీఎస్టీ 2.0 వలన కలిగే ప్రయోజనాలను వివరించేందుకు నెలరోజుల పాటు అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు కలెక్టర్ హిమాన్షు శుక్ల చెప్పారు. ఈ నెల 25 నుంచి 29వ తేదీ వరకు ఇంటింటికి జీఎస్టీ ఫలాల పేరుతో తగ్గిన నిత్యావసర వస్తువుల వివరాలకు, కలుగుతున్న ప్రయోజనాలను ప్రతి ఇంటికి వివరించనున్నట్లు చెప్పారు. వ్యవసాయ, అనుబంధ రంగాల్లో కలిగే ప్రయోజనాలను ఈనెల 30 నుంచి అక్టోబర్ 6వ తేదీ వరకు, మానవ వనరుల అభివృద్ధి డిజిటల్ సాధికారతపై అక్టోబర్ 7 నుంచి అక్టోబర్ 13వ తేదీ వరకు, వికాస్ విశ్వాస్ నమ్మకమైన అభివృద్ధిపై అక్టోబర్ 14 నుంచి 18వ తేదీ వరకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని కలెక్టర్ చెప్పారు. అక్టోబర్ 19న జీఎస్టీ వేడుకలను ఘ నంగా నిర్వహించనున్నట్లు చెప్పారు.ఈ కార్యక్ర మాల్లో ప్రజలందరూ పెద్దఎత్తున పాల్గొని విజ య వంతం చేయాలని కలెక్టర్ హిమాన్షు శుక్లా పిలు పునిచ్చారు.

**జీఎస్టీ సేవలు మరింత సులభం : జాయింట్ కమిషనర్**

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి జీఎస్టీ 2.0 వలన పన్నుల తగ్గింపుతో పాటు జీఎస్టీ రిజిస్ట్రేషన్, రీఫండ్, జీఎస్టీ వివాదాల పరిష్కారం వంటి సేవలు చాలా సులభతరమైనట్లు జాయింట్ కమిషనర్ కిరణ్ కుమార్ చెప్పారు. జీఎస్టీ విస్తృత ప్రయోజనాలను ప్రజలకు అర్థమయ్యేలా అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. జీఎస్టీ 2.0తో ప్రజలకు అవసరమయ్యే ప్రధాన వస్తువులన్నీ 5, 18 శాతం పరిధిలోకి వచ్చినట్లు చెప్పారు. దీంతో ప్రజలకు ఆర్థికంగా మేలు కలుగుతుందన్నారు. క్యాన్సర్ మెడిసిన్స్, ఇన్సూరెన్సులపై జీఎస్టీ పూర్తిగా ఎత్తివేయడం శుభపరిణామంగా ఆయన చెప్పారు. తమ శాఖ ఆధ్వర్యంలో దుకాణాలను, షాపింగ్ మాల్స్‌ను తనిఖీ చేస్తూ ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు జీఎస్టీ అమలు తీరును పర్యవేక్షిస్తున్నట్లు చెప్పారు. త్వరలోనే పూర్తిస్థాయిలో జీఎస్టీ ఫలాలు అందుబాటులోకి వస్తాయని ఆయన ఈ సందర్భంగా చెప్పారు.

## నగరానికి 13.50 కోట్ల నిధులు మంజూరు
### - జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల



**నెల్లూరు కలెక్టరేట్, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త** నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రాంలో భాగంగా నెల్లూరు నగరానికి 2025 - 26 సంవత్సరానికి రు. 13.50 కోట్ల నిధులు మంజూరైనట్లు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల తెలిపారు. బుధవారం కలెక్టర్ చాంబర్‌లో వారి అధ్యక్షతన ఎన్‌సిఏపి కింద మంజూరైన నిధుల వినియోగానికి సంబంధించి అమలు కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎండ్ టు ఎండ్ పేవింగ్, గ్రీనరీ డెవలప్‌మెంట్ ,మెకానికల్ రోడ్ స్వీపింగ్ మొదలైన వాటితో సహా దుమ్ము నియంత్రణ కోసం రోడ్ నిర్మాణ పనులు చేపట్టాలన్నారు. మియావాకీ ప్లాంటేషన్‌తో నగరంలో పచ్చదనం అభివృద్ధికి కృషి చేయాలన్నారు. తొలుత పొల్యూషన్ కంట్రో ల్ బోర్డ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అశోక్ కుమార్ సమావేశ ఉద్దేశాన్ని వివరిస్తూ సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఆంధ్రప్రదేశ్‌లోని 13 నగరాలను పర్టిక్యులేట్ మ్యాటర్ (పిఎం10)కి సంబంధించి నాన్ అటైన్‌మెంట్ సిటీలుగా గుర్తించిందని వాటిలో నెల్లూరు నగరం కూడా ఉన్నట్లుగా తెలిపారు. వాయు కాలుష్యాన్ని అరికట్ట డానికి, నెల్లూరుకు స్వచ్ఛమైన గాలి కోసం సమగ్ర కార్యాచరణ ప్రణాళికను సంబంధిత రాష్ట్ర అధికారులతో సంప్రదించి రూపొందించారని, దీనిని సిపిసిబి ఆమోదించిందని తెలిపారు. నిర్దేశించిన నిబంధనలకు వాయు కాలుష్య స్థాయిలను తగ్గించడానికి కార్యాచరణ ప్రణాళికలను సమర్థవంతంగా అమలు చేయడం కోసం సిటీ ఇంప్లిమెంటేషన్ కమిటీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ నందన్, డిటిసి చందర్, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ మారుతి ప్రసాద్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఈవీఎం గోడౌన్ల వద్ద పటిష్ట భద్రతా చర్యలు
### - జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల



**నెల్లూరు అగ్రికల్చర్, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త** భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలను కచ్చితంగా అమలు చేస్తూ ఈవీఎం గోడౌన్ల వద్ద పటిష్ట భద్రతా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల అధికారులకు సూచించారు. బుధవారం ఉదయం నగరంలోని ఆర్డీవో కార్యాలయ ప్రాంగణంలో గల ఈవీఎం గోడౌన్లను రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈవీఎంలు భద్రపరిచిన మూడు గోడౌన్లను క్షుణ్ణంగా పరిశీలించిన కలెక్టర్ అధికారులకు పలు సూచనలు చేశారు. అగ్నిమాపక పరికరాలను పరిశీలించి అన్నీ కూడా కండిషన్లో ఉండేలా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అగ్నిమాపక శాఖ అధికారులకు సూచించారు. గోడౌన్ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆర్డీవో కు సూచించారు. ఎన్నికల సంఘం సూచించిన నిబంధనల మేరకు ఈవీఎం గోడౌన్ల వద్ద అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి, బీజేపీ, వైసీపీ, కాంగ్రెస్ పార్టీల ప్రతినిథులు రసూల్, శ్రీనివాస్, మందల వెంకటేష్ శేషయ్య, బాల సుధాకర్, జిల్లా రెవెన్యూ అధికారి కె విజయ్ కుమార్, ఆర్డీవో అనూష, తాసిల్దార్ షఫీ మాలిక్, ఎలక్షన్ డీటీలు ఆషర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## 30 సంవత్సరాలుగా ప్రసాదాలు అందజేస్తున్న
### చిట్టుమూరి వారి కుటుంబం,బండి వారి కుటుంబం



**బుచ్చి సెప్టెంబర్ 24 ప్రభాతవార్త** జొన్నవాడ శ్రీమల్లికార్జునస్వామి,కామాక్షితాయి అంటే ఆ కుటుంబాలకు వల్లమాలిన భక్తి గత 30 సంవత్సరాల నుండి కామాక్షితాయి సేవలో తరిస్తున్నారు.ఏటా శరన్నవరాత్రి వేడుకలలో భక్తులకు సంతృప్తిగా ప్రసాదాలు పెట్టి తరిస్తున్నారు. ఎఎస్ పేట మండలానికి చెందిన చిట్టుమూరు వెంకటరెడ్డి, దామరమడుగు గ్రామానికి చెందిన బండి లక్ష్మీనరసారెడ్డి అమ్మవారి సన్నిధిలో భక్తులకు ప్రసాదాలు అందజేస్తున్నారు. 11 రోజులు పాటు జరిగే దసరా ఉత్సవాలలో తమ కుటుంబ సభ్యులంతా అమ్మవారి సేవలో ఉంటారని తెలిపారు. కామాక్షితాయి అనుగ్రహంతో తమ కుటుంబాలు వృద్ధి చెందాయని వారు తెలిపారు. అమ్మవారి ఆశీస్సులు ప్రతి ఒక్కరికి ఉండాలని అన్నారు. ఈకార్యక్రమం జీవితాంతం నిర్వహిస్తామని తెలిపారు. అమ్మసేవలో ఉన్న సంతృప్తి చెప్పనలవిగాని దని వారు ఒకింత ఉద్వేగానికి గురైయ్యారు.

# ఉల్లిపాయా నీ జాడెక్కడా..?

### - రైతు బజార్లో కనిపించని ఉల్లిపాయల విక్రయాలు

- లోపబూయిష్టంగా విక్రయాల నిర్వహణ
- మొదట్లో చౌక ధరకు అందిస్తున్నామని ప్రచార ఆర్భాటం
- అనంతరం జాడేలేని ఉల్లిపాయల విక్రయ కేంద్రం



**నెల్లూరు అగ్రికల్చర్, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్‌లో ఈ ఏడాది ఉల్లిపాయల పంట దిగుబడి ఆశించిన మేర కన్నా అధికంగా రావడంతో ఉల్లి రైతుకు కష్టాలు మొదలయ్యాయి. దీంతో కర్నూలు మార్కెట్లో ఉల్లిపాయలు కొనే నాథుడే లేడు. కొనుగోలుదారుల జాడలేక ఉల్లి రైతు దిక్కుతోచని స్థితికి చేరుకున్నాడు. దీన్ని గమనించి రాష్ట్ర ప్రభుత్వం ఉల్లి రైతుకు మేలు చేయాలన్న ఉద్దేశంతో రైతు వద్ద కేజీ రూ.25 లకు కొనుగోలు చేసి, రైతు బజార్లలో రూ.12 లకే 1 కేజీ వంతున విక్రయాలు సాగించింది. మార్కెటింగ్ శాఖ తరుపున అన్ని జిల్లాల్లో ఆగష్టు మాసం చివరిలో ఉల్లిపాయల విక్రయ కేంద్రాలు ప్రభుత్వమే ప్రారంభించింది. దీంతో ప్రజలంతా ఉల్లిపాయలు తక్కువ ధరకే అందుతాయని భావించినా, ఆ ఆశ నిరాశగానే మిగిలిపోయింది. ప్రారంభించిన నాటి నుంచి ఉల్లిపాయల విక్రయ కేంద్రాలపై, ప్రభుత్వ చిత్తశుద్ధి కొరబడడంతో ఆదిలోనే అవి అట్టర్ ఫ్లాప్ అయ్యాయి. నెల్లూరులోని రెండు రైతు బజార్లలో ప్రభుత్వం అగ్రికల్చర్ మార్కెటింగ్ శాఖ తరుపున విక్రయ కేంద్రాలు ప్రారంభించింది. ఈ విక్రయ కేంద్రాలు నవాబుపేట రైతు బజార్లో ఒకటి కొనసాగగా, రెండవది ఫత్తే ఖాన్ పేట రైతు బజార్లో ప్రారంభించారు. అంతవరకు భాగానే ఉన్నా ఫత్తేఖాన్ పేట రైతు బజార్‌కు నాసిరకం ఉల్లిపాయలు రావడంతో ప్రజలు వీటి కొనుగోలుకు విముఖత చూపారు. ఇక్కడకు వచ్చే ఉల్లిపాయల దిగుమతిని ప్రభుత్వం మార్క్‌ఫెడ్‌కు అప్పగించింది. నవాబుపేట రైతు బజార్‌కు నాణ్యమైన ఉల్లిపాయలు అందించగా, ఫత్తేఖాన్‌పేట రైతు బజారుకు మాత్రం కొని తినలేనంత నాసిరకం సరుకును మార్క్‌ఫెడ్ అందజేసింది. ఈ నాసిరకం ఉల్లిపాయలపై గతంలో వార్త జాతీయ దినపత్రికలో కథనాలు ప్రసారం చేసినా ప్రభుత్వంలో ఎలాంటి చలనం కలగలేదు. ఫత్తేఖాన్ పేట రైతు బజార్లో ఉల్లి విక్రయ కేంద్రాన్ని సందర్శించిన ప్రభాతవార్త, అక్కడ ఉల్లిపాయల విక్రయ కేంద్రం కనిపించకపోవడంతో అవాక్కయ్యారు. ప్రభుత్వం ప్రచార ఆర్భాటంగా ప్రారంభించిన ఉల్లి విక్రయ కేంద్రం ప్రస్తుతం బోసిపోయి కనిపిస్తోంది. ఇదేమని మార్కెటింగ్ శాఖ అధికారులను ప్రశ్నించగా ఉదయమే ఉల్లి సరుకు అయిపోయిందని, అందు వల్లనే విక్రయ కేంద్రం లేదన్నారు. ఏ లక్ష్యంతో చౌక ధరకు ఉల్లి విక్రయం అని ప్రభుత్వం ఏర్పాటు చేసిందో అధికారుల ఉదాసీన వైఖరితో ఆలక్ష్యం నీరుగారుతోంది. ఉల్లిపాయల కోసం రైతు బజార్‌కి వచ్చిన ప్రజలు అక్కడ ఉల్లిపాయలు విక్రయించకపోవడంతో ఉసూరుమంటూ వెనుదిరుగుతున్నారు. అగ్రికల్చర్ మార్కెటింగ్ శాఖ, మార్క్‌ఫెడ్ అధికారుల సమన్వయ లోపం కారణంగానే, ఈ ఉల్లి విక్రయ కేంద్రాలు ఇలా తయారయ్యాయి. నాణ్యమైన ఉల్లిపాయలను ఇకనైనా అందించాలని పగటిపూటంతా విక్రయాలు అందుబాటులో ఉండేలా చూడాలని నెల్లూరు నగర ప్రజలు కోరుతున్నారు.



## స్వదేశీ వస్తువులనే వాడుదాం.. స్థానిక వ్యాపారాన్ని అభివృద్ధి చేద్దాం

ఎంపీ వేమిరెడ్డి ఆదేశాలతో మూడో రోజు జీఎస్టీ 2.0పై ప్రజలకు అవగాహన కల్పించిన టీడీపీ నాయకులు కేతంరెడ్డి వినోద్‌రెడ్డి
- ప్రతి వస్తువుపై జీఎస్టీ తగ్గించడంతో స్థానికుల హర్షం
- నిత్యవసరాలు తగ్గి ప్రజలపై భారం తొలగుతుందని వెల్లడి
- కూటమి ప్రభుత్వం ప్రజల కోసమే పని చేస్తోంది



**నెల్లూరు, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త - వైద్యం** స్వదేశీ వస్తువులనే వాడి స్థానిక వ్యాపారిన్న అభివృద్ధి చేద్దామని ప్రధాని నరేంద్ర మోడీ పిలుపునిచ్చారని టీడీపీ నాయకులు కేతంరెడ్డి వినోద్‌రెడ్డి అన్నారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పిలుపు మేరకు బుధవారం నగరంలోని పెద్ద బజార్ ప్రాంతం డైకాస్ రోడ్డులో జీఎస్టీ 2.0పై వ్యాపారులకు, స్థానిక ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. టీ అంగళ్లు, బిరియానీ హోటళ్లకు, పండ్ల వ్యాపారుల వద్దకు వెళ్లి జీఎస్టీ 2.0 ద్వారా ప్రజలకు జరుగుతున్న లబ్దిని వివరించారు. ప్రధాని మోడీ ఎంతో ఉన్నత ఆశయంతో పేద, మధ్య తరగతి ప్రజలకు దసరా కానుకగా దీన్ని అమలు చేస్తున్నారని చెప్పారు. వైద్య పరంగా ఎంతో కీలకమైన ఔషధాల ధరలను కూడా కేంద్ర ప్రభుత్వం జెస్టీ నుంచి మినహాయించిందని కేతంరెడ్డి వినోద్ రెడ్డి అన్నారు. అలాగే ప్రజలకుభీమా కల్పించే దానిపై కూడా పన్నును తొలగించిందని వెల్లడించారు. పిల్లలకు ఉపయోగపడే పెన్సిళ్లు, బుక్కులు ,ఇతర వస్తువులపై కూడా జీఎస్టీ లేకుండా చేసినట్టు పేర్కొన్నారు. దాంతో పాటు నిత్యం ఇళ్లలో ఉపయోగించే నిత్యవసరాల ధరలు కూడా తగ్గాయన్నారు. దీని ద్వారా ప్రతి ఇంట్లో ప్రజలు లబ్ది చేకూరుతోందని పేర్కొన్నారు. దేశ వ్యాప్తంగా ఏడాదికి దాదాపు 2 లక్షల కోట్ల మేర ప్రజలపై భారం తగ్గుతుందన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో ప్రపంచ దేశాల్లో మన దేశం పరపతి పెరిగిందని అన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో సుపరిపాలన అందుతోందని అన్నారు. ఇప్పటికే సూపర్ సిక్స్ పథకాలు అమలు చేశారని, పీ4ద్వారా పేదరిక నిర్మూలనకు కృషి చేస్తున్నారని చెప్పారు. జీఎస్టీ ద్వారా ప్రజలు సంతోషంగా ఉన్నారని, వ్యాపారులు కూడా జెఈస్ట సంస్కరణలను స్వాగతిస్తున్నారని అన్నారు. నెల్లూరు ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని, మంత్రిగా నారాయణను, ప్రజలకు అత్యధిక మెజార్టీతో గెలిపించారని చెప్పారు. ఎంపీ సహకారంతో దగదర్తి ఎయిర్‌పోర్టు నిర్మాణం కూడా త్వరగా పూర్తవుతుందని వివరించారు. కూటమి ప్రభుత్వం ప్రజల కోసమే పని చేస్తోందని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో టీడీపీ క్లస్టర్ ఇన్‌చార్జి ఎండీ జాకీర్ షరీఫ్, 43 డివిజన్ టీడీపీ అధ్యక్షులు షేక్ జమీర్, టీడీపీ మనార్టీ నాయకులు షేక్ ఫజల్ అహ్మద్, షేక్ హాజీ, సయ్యద్ ముజహర్, ఖాదర్ భాష, జవాద్, వినయ్, కుక్క ప్రభాకర్, మహిళా నాయకులు గౌసున్నీసా, జాన్సీ తదితరులు పాల్గొన్నారు.



## నేడు చేజర్లలలో మెగా రక్తదాన శిబిరం

**చేజర్ల సెప్టెంబర్ 24 ప్రభాతవార్త :** మండలకేంద్రమైన చేజర్లలలో గురువారం ఉదయం బిజెపి పార్టీ ఆద్వర్యంలో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు బిజెపి మండల అద్యక్షులు గుండాల విజయ్‌బాస్కర్‌రెడ్డి తెలిపారు. ఈసందర్బంగా ప్రధానమంత్రి నరేంద్రమోడీ జన్మదినం పురస్కరించుకొని బిజెపి కేంద్ర కమిటి ఆదేశాలు మేరకు సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నామన్నారు. నెల్లూరు రెడ్ క్రాస్ వారి ఆద్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించనున్నట్లు తెలియజేశారు. ఈకార్యక్రమానికి మండలంలోని బిజెపి,తెలుగుదేశం పార్టీనాయకులు కార్యకర్తలు, జనసేన నాయకులు, నరేంద్రమోడీ అభిమానులు అందరూ పాల్గోని రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని వారు పిలుపు నిచ్చారు.

## బంగారు కుటుంబాలుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యం



**వింజమూరు, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన పీ 4 లక్ష్యంగా పేదరిక నిర్మూలన చేయాలని దిశగా అడుగులు వేయడం జరుగుతుందని ఎంపీడీవో శ్రీనివాసులురెడ్డి తెలియజేశారు. బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సచివాలయ సిబ్బందికి పీ4 మొబైల్ యాప్ గురించి ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ సచివాలయ ఉద్యోగులను బంగారు కుటుంబాలకు, పేదలకు మధ్య అనుసంధానకర్తలుగా నియమిస్తూ పేదలను గుర్తించి బంగారు కుటుంబాలుగా తీర్చిదిద్దే విధంగా పని చేయడం పీ 4 యొక్క ప్రధాన ఉద్దేశం అన్నారు. ఇప్పటికే కొన్ని బంగారు కుటుంబాలను గుర్తించామన్నారు. వారిని వీరికి అనుసంధానం చేస్తూ వారి అవసరాలను తీర్చే విధంగా పని చేయడమే రాష్ట్ర ప్రభుత్వం యొక్క లక్ష్యమన్నారు. వారి అవసరాలను తీర్చిన వెంటనే యాప్‌లో పొందుపరచాలని సూచించారు. పేదరికం లేని రాష్ట్రాన్ని సాధించాలన్నదే లక్ష్యమన్నారు. పేద కుటుంబాలను అభివృద్ధి పథంలోకి తీసుకురావడంతో పాటు పేదరికం తగ్గించాలని లక్ష్యం పీ 4 పథకానికి నాంది ముఖ్యంగా చేతి పనులు చేసుకునే వారు కూలి పనులు చేసుకునే వారు సంచార జాతులను మూడు రకాల పేదలుగా వర్గీకరించి వారికి ఏ విధంగా మేలు చేస్తే వారి జీవితాలు మారుతాయి అన్న అంశంపై సమాచారం సేకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డీ కే.రామారావు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## స్వస్థినారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం



**కలిగిరి, శప్టెంబర్24, ప్రభాతవార్త;** మండల కేంద్రమైన కలిగిరి ప్రాథమిక వైద్య కేంద్రములో బుదవారం స్వస్తి నారీ, సశక్తి పరివార్అబయాన్ అనేకార్యక్రమం నిర్వహిం చారు. అదేవిదంగా మహిళల ఆరోగ్య పరీక్షల కోసం ఉచిత వైద్యశిబిరం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో మహిళలకు వస్తున్న అనేక సమస్యపై వైద్యశిబిరం నిర్వహించి వివిద పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్బంగాజరిగిన సమావేశంలో వైద్యాదికారిణి మాట్లాడుతూ మహిళల్లో ప్రస్తుతం వస్తున్న గర్బాశయముఖద్వారా క్యాన్సర్,రొమ్ము క్యాన్సర్,నోటి క్యాన్సర్ లాంటి వాదులు ఎలా వస్తాయన్న విషయమై మహిళలకు వివరించారు.మహిళలుగర్బవతులు రక్త హీనతకు గురికాకుండా మంచి పౌష్టికా హారం తీసుకోవాలని సూచించారు.దీర్ఘకాలిక వ్యాదులు ఉన్నవారికి బిపి, షుగర్ వ్యాదులపై పరీక్షలు నిర్వహించారు.అనంతరం వారికి పౌష్టికాహారం అందించడం జరిగింది.ఈకార్యక్రమంలో వైద్యాదికారిణి బిజ్జం గీతారెడ్డి,కలిగిరి జడ్పీటీసి సబ్యులు పాలూరి మాల్యాద్రిరెడ్డి,మండల టిడిపి కన్వీనర్ బిజ్జం క్రిష్ణారెడ్డి, కలిగిరి గ్రామ సర్పంచి రాగి దివ్య,సొసైటీ అద్యక్షులు కదిరి రంగారావు,వై. సతీష్, కొండల రావు తదితరులు పాల్గొన్నారు.

## వెంకటాచలం సర్పంచ్ చెక్ పవర్ రద్దు



**నెల్లూరు కలెక్టరేట్, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త :** జిల్లాలోని వెంకటాచలం గ్రామపంచాయతీ సర్పంచ్ మందల రాజేశ్వరి చెక్ పవర్ ఆరు నెలల పాటు రద్దు చేస్తూ జిల్లా పంచాయతీ అధికారి లక్కిరెడ్డి శ్రీధర్ రెడ్డి బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. సాధారణ నిధులు దుర్వినియోగం చేశారని, అభ్యంతరకరమైన ఖర్చులు చేశారని వచ్చినారు పనుల మేరకు నెల్లూరు డివిజనల్ పంచాయతీ అధికారి చేత విచారణ జరిపించిన డీపీఓ ఇందుకు సంజాయిషీ కోరుతూ వెంకటాచలం సర్పంచ్‌కి షోకాజ్ నోటీసు ఇచ్చిన విషయం విదితమే. సర్పంచ్ ఇచ్చిన వివరణ సంతృప్తికరంగా లేకపోవడంతో ఆరు నెలల పాటు చెక్ పవర్ రద్దుచేస్తూ డిపిఒ ఉత్తర్వులు జారీ చేశారు.

## బుచ్చిలో స్వస్త్ నారి,సశక్త్ పరివార్



**బుచ్చి సెప్టెంబర్ 24 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో స్వస్త్‌నారి,సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా వైద్యశిబిరం నిర్వహించారు. ఈ వైద్యశిబిరంలో వైద్యనిపుణులు పాల్గొని మహిళలకు వైద్యపరీక్షలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మహిళలకు పలు పరీక్షలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో ముఖ్య అతిధిగా ఆసుపత్రి కమీటి మెంబర్లు దొడ్ల కోదండరామిరెడ్డి, తుమ్మల ప్రసాద్,రామిశెట్టి రమణమ్మ కూటమి నాయకులు పాల్గొన్నారు. అనంతరం పలువురు అధికారులు, నాయకులు రక్తదానం చేశారు.ఈ సందర్బంగా డాక్టర్ పద్మజా మాట్లాడుతు సెప్టెంబర్ 17న దేశ ప్రధాని జన్మదినం పురస్కరించుకొని స్వస్త్‌నారి,సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా వైద్యశిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. దేశవ్యాప్తంగా మహిళలకు మెరుగైన ఆరోగ్యసేవలు అందించాలనే లక్ష్యం అని చెప్పారు. మహిళలు పౌష్టికాహారం తీసుకోని ప్రతిరోజు వ్యాయామం చేయాలన్నారు. స్త్రీ ఆరోగ్యం ఉంటే కుటుంబం గ్రామం ఆరోగ్యంగా ఉంటుందన్నారు. పలు వ్యాధుల కు సంబందించిన డాక్టర్లు వచ్చి మహిళలకు పలు వైద్య పరీక్షలు చేశారన్నారు. మహిళలు ఎదుర్కుంటున్న ఆరోగ్య సమస్యలను ముందుగానే గుర్తించి నివారణ చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు తాళ్ళ నరసింహస్వామి,వల్లూరు రాఘవరెడ్డి ,,బిజెపి, నాయకులు రామిశెట్టి మోహన్ జిల్లా ఉపాద్యాక్షులు కాసా శ్రీనివాసులు,జనసేన నాయకులు ,హాస్పటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ విష్ణాలయంలో ధాన్యలక్ష్మీ దేవి అలంకారం



**కావలి, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త:** కావలి విష్ణాలయం శ్రీ లక్ష్మీకాంత స్వామి ఆలయం నందు శ్రీ రాజ్యలక్ష్మీ అమ్మవార్ల శరన్నవరాత్రి ఉత్సవాల సందర్బంగా బుధవారం శ్రీ ధాన్యలక్ష్మీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనం ఇవ్వడం జరిగింది. ఈ సందర్బంగా ప్రధాన అర్చకులు నారాయణం రామాచార్యులు అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు కనువిందు కలిగించారు. ఉదయం నుండి సాయంత్రం వరకు అభిషేకాలు, ప్రత్యేక అర్చనలు, రాజ్యలక్ష్మీ దేవికి లలిత సహస్రనామార్చన తదితర కార్యక్రమాలను చేపట్టడం జరిగింది.ఆలయ ఈవో అరవ రాధాకృష్ణ,ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త కసవరాజు వెంకట కృష్ణ మోహన్ లు భక్తులకు అన్నిసౌకర్యాలు కల్పించడం జరిగింది అమ్మవారిని దర్శించుకోవడానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించడం జరిగింది. ఆలయానికి ఏర్పాటుచేసిన విద్యుత్ దీప అలంకరణ అందర్నీ ఆకట్టుకోవడం జరిగింది.

### ఇసిసిఇ పూర్వ బాల్యారంభదశ బిడ్డల ఎదుగుదలకు కీలకం సూపర్‌వైజర్ పద్మావతి



**బుచ్చి సెప్టెంబర్ 24 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెంలోని మండలంలోని రేబాల పంచాయితీలోని రేబాల ఎస్‌టి అంగన్‌వాడీ సెంటర్‌లకు సంబం దించి 8వ రాష్ట్రీయ పోషణ మాసోత్సవాలు ఆయా అంగన్ వాడీ కార్యకర్తలు నిర్వహించారు. సూపర్‌వైజర్ డి.పద్మావతి ఈకార్యక్రమంలో పాల్గొని ఈకార్య క్రమాన్ని గురించి వివరించారు .ఇసిసిఇ పూర్వ బాల్యారంభదశ బిడ్డల ఎదుగుదలకు చాలా కీలకమని అన్నారు. తల్లులకు, బాలింతకు పౌష్టికాహారం యొక్క విశిష్టత గురించి వివరించారు . చిన్నతనంలోనే పిల్లలు అధిక బరువు, కొలస్ట్రాల్ ఉంటే వారి పట్ల ప్రత్యేక శ్రద్ద వహించాల్సి ఉంటుందని అన్నారు. పిల్లలు నిత్యం వ్యాయం చేసే విధంగా తల్లులు శ్రద్ద వహించాలని సూచించారు. ప్రధానంగా చక్కర, అధిక ఉప్పు,నూనె తగ్గించాలని, వ్యాయామం చేయాలని అన్నారు.ఈ సందర్బంగా స్టాల్స్‌లో తక్కువ ధరతో ఎలా పౌష్టికాహారం తయారు చేసుకోవాలి,ఇండ్ల వద్ద దొరికే ఆకుకూరలు గురించి పూర్తి స్థాయిలో వివరించారు.ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు భారతి, ఎస్‌కె షమీమ్, టి అనీలమ్మ, ఎం.అనిత, అంగన్‌వాడీ హెల్పర్లు తల్లు పాల్గొన్నారు. పౌష్టికాహారం స్టాల్స్ ఏర్పాటు చేసి తల్లులకు అవగాహన కల్పించారు.

## మడపల్లిలో బిజెపి ఆద్వర్యంలో మెగా హెల్త్ క్యాంపు



**చేజర్ల సెప్టెంబర్ 24 ప్రభాతవార్త :** చేజర్ల మండలంలోని మడపల్లి గ్రామంలో ఆగ్రామ బిజెపి నాయకులు ఆద్వర్యంలో స్వస్థ్‌నారీ-సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా బుధవారం వైద్యశిబిరం నిర్వహిం చారు.ఈ సందర్బంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని సేవా కార్యక్రమాల్లో భాగంగా మహిళల ఆరోగ్య పరిరక్షణ, రక్తహీనత నివారణ, క్షయవ్యాధి గుర్తింపు, పోషకాహార లోపాల నియంత్రణ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించారు. వైద్యాధికారి మహిళలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మద్దాల వెంకటమ్మ, బిజెపి నాయకులు కోటేశ్వర్‌రెడ్డి, జగ్గారెడ్డి, వైద్యసిబ్బంది,గ్రామస్తులు పాల్గొన్నారు.

## సత్యం సూపర్ బ్యాండ్ మేళాన్ని అభినందించిన కందుకూరి



**కావలి, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త:** కావలి పట్టణంలోని కొత్త బజారు నందు వెలసి ఉన్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం నందు అంగరంగ వైభవంగా జరుగుతున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాలకు ఆలయ కమిటీ సత్యం సూపర్ బ్యాండ్ మేళం సాక్సో ఫోన్ కచేరిని ఏర్పాటు చేయడం జరిగింది. సత్యం సూపర్ బ్రాండ్ మేళం సాక్సో ఫోన్ ను ఎంతో అద్భుతంగా వాయించిన సత్యం సూపర్ బ్యాండ్ మేళం నిర్వహకులు తాళ్లపాలెం సత్యనారాయణను మరియు వారి మిత్రబృందాన్ని కచేరి విన్న కమిటీ సభ్యులు, భక్తులు, అందరూ తన్మయత్వానికి గురై మైమరిచిపోయారు సత్యం సూపర్ బ్యాండ్ బృందం వారిని తమ కరతాళ ధ్వనులతో అభినందనలు తెలియజేసి దుస్సాలువాలతో ఘనంగా సత్కరించి తీర్థ ప్రసాదములు అందజేయడం జరిగింది. సత్యం సూపర్ బ్యాండ్ మేళం విన్న ప్రముఖ పారిశ్రామికవేత్త, శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం శాశ్వత గౌరవ అధ్యక్షులు కందుకూరి వెంకట సత్యనారాయణ సత్యం సూపర్ బ్యాండ్ మేళం బృందం వారికి కొంత నగదును బహుమతిగ ఇచ్చి అభినందించడం జరిగింది.

## మాజీ ఎమ్మెల్యే మేకపాటి వెన్నవాడకు రాక నేడే

**ఆత్మకూరు ,సెప్టెంబరు24,ప్రభాతవార్త :** ఆత్మకూరు మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి ఆత్మకూరు మండలం వెన్నవాడకు బుధవారం రానున్నారని మేకపాటి కార్యాలయ ప్రతినిధులు తెలిపారు. వెన్నవాడ పిఎసిఎస్ సొసైటీ అధ్యక్షుడు పర్వతరెడ్డి బలరామిరెడ్డి ఇటీవల మృతి చెందారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించేందుకు విక్రమ్‌రెడ్డి వస్తున్నారని వారు తెలిపారు. అనంతరం మధ్యాహ్నం 12గంటలకు అనంతసాగరం మండలం వరికుంటపాడు గ్రామంలో వైఎస్‌ఆర్‌సిపి ఎంప్లాయిస్, పెన్షనర్ల విభాగ నియోజకవర్గ అధ్యక్షుడు తిరుమలరెడ్డి రాజగోపాల్‌రెడ్డి తల్లి రమణమ్మ ఇటీవల మృతిచెందడంతో వారి ఉత్తర క్రియల కార్యక్రమానికి హాజరవుతారని వారు తెలిపారు.

## సోము వీర్రాజు కు కృతజ్ఞతలు తెలిపిన తలమంచి రవి



**కావలి, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త:** శాసన మండలి సభలో ఎమ్మెల్సీ సోమువీర్రాజు బుధవారం రజకులను ఎస్టీలుగా గుర్తించాలి అని చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా కావలి రజకుల కులస్తులు సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం కావలి రజకుల సంఘం సభ్యులు తల మించి రవి మాట్లాడారు రజకులను ఎస్టీలలో చేర్చాలని శాసనమండలిలో ఎమ్మెల్సీ సోము వీర్రాజు మాట్లాడటం గొప్ప విషయమని కావలి రజకుల తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఎన్నికల ప్రచారం లో కూడా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రజకులను ఎస్సీ జాబితాలో చేరుస్తామని హామీ ఇచ్చి ఉన్నారని తెలియజేశారు.కొన్ని రాష్ట్రాల్లో రజకులను ఎస్సీలు గా కొన్ని రాష్ట్రాల్లో ఎస్టిలు గా పరిగణలోకి తెచ్చున్నారని కానీ మన రాష్ట్రము లో మాత్రమే బీసీ లుగా చెలామణిలో ఉన్నామని తెలియజేశారు. కావున వీలైనంత త్వరగా రజకులకు న్యాయం చేసి అండగా నిలవాలని కోరారు .

## ఉద్యోగం ఇప్పిస్తానంటూ మోసం

**నెల్లూరు క్రైమ్, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త :** ఉద్యోగం ఇస్తానంటూ ఓ వ్యక్తిని మోసం చేసి రూ. 11 లక్షల నగదు తీసుకున్న నిందితుడిపై వేదయపాలెం పోలీస్ స్టేషన్‌లో బుధవారం కేసు నమోదైంది. పోలీసుల కథనం మేరకు న్యూ మిలిటరీ కాలనీకి చెందిన వినోద్ కుమార్ బీటెక్ డిగ్రీ పూర్తి చేసి ఉద్యోగాన్వేషణలో ఉన్నాడు. ఖాళీగా ఉండడం ఇష్టం లేక తన మామ స్థానిక డైకస్ రోడ్డు సెంటర్లో నిర్వహించే కేఫ్‌లో పనిచేస్తుంటాడు. ఈ క్రమంలో తరచూ కేఫ్ కు వచ్చే శివాజీ కాలనీకి చెందిన సాయి కృష్ణతో పరిచయం ఏర్పడింది. తాను విజయవాడలో క్రైమ్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్‌గా పనిచేస్తున్నట్లు వినోద్ కుమార్ కు తెలిపాడు. అలాగే అటవీశాఖలో పలువురు ఉన్నత ఉద్యోగులతో తనకు దగ్గర పరిచయాలు ఉన్నాయని, ఆ శాఖలో మంచి ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మబలికి వినోద్ కుమార్ నుండి రూ. 11 లక్షలు నగదు తీసుకున్నాడు. ఎంత కాలమైనా ఎటువంటి స్పందన లేకపోవడంతో వినోద్ కుమార్ తన బంధువులతో కలిసి విచారించగా సాయి కృష్ణ అసలు పోలీస్ శాఖలో పనిచేయడం లేదని వెల్లడైంది. దీంతో తాను మోసపోయానని గ్రహించిన వినోద్ కుమార్ సాయి కృష్ణను నిలదీయగా తన కారు, మోటార్ సైకిల్‌ను తమ వద్ద ఉంచుకొని ఇవ్వాల్సిన పూర్తి నగదు ఇచ్చాక తీసుకుంటానని నమ్మ బలికాడు. ఈ సంఘటన జరిగి నెలలు గడుస్తున్న సాయి కృష్ణ నుండి ఎటువంటి సమాచారం లేకపోవడంతో బాధితుడు వేదాయపాలెం పోలీసులను ఆశ్రయించాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న వేదాయపాలెం పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు.

## నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా అన్నపూర్ణ దేవి



**బిట్రగుంట సెప్టెంబర్ 24 ప్రభాతవార్త:** బోగోలు మండలం విశ్వనాధరావుపేట లోని శ్రీ రామలింగేశ్వరస్వామి దేవస్థానం లో నవరాత్రి ఉత్సవాలలో భాగంగా రాజరాజేశ్వరి దేవిని అన్నపూర్ణ దేవి అలంకరణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## వేడుకగా అన్నపూర్ణాదేవి అలంకారం



సంగం సెప్టెంబర్ 24 ప్రభాతవార్త : మండలకేంద్రమైన సంగంలోని శ్రీ కామాక్షి సమేత సంగమేశ్వరస్వామి వారి సన్నిధిలో జరుగుతున్న శరన్న వరాత్రి వేడుకలలో భాగంగా అమ్మవారు అన్నపూర్ణాదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు అమ్మవారిని దర్శించుకొని తీర్ద ప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమానికి ఉభయకర్తలుగా కీర్తి శేషులు పిట్టు రమణారెడ్డి ,శంకరమ్మ జ్ఞాపకార్దం పిట్టు మల్లికార్జున,పద్మజా వ్యవహారించారు.

## కావలి శివాలయంలో శ్రీ అన్నపూర్ణాదేవి అలంకారం



**కావలి, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త:** కావలి శివాలయంలో శ్రీ దుర్గ భ్రమరాంబా సమేత మల్లేశ్వర స్వామి వారి దేవస్థానము నందు శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా బుధవారం శ్రీ అన్నపూర్ణదేవి అలంకారంలో భక్తులకు దర్శనం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధాన అర్చకులు శశిధర్ గురుకుల్ అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు కనువిందు కలిగించారు. ఉదయం నుండి సాయంత్రం వరకు అభిషేకార్చనలు,నవ కలశార్చన, బాలాజపము, నవ వర్ణార్చన, అన్నపూర్ణ హోమము, అలిహరణ తదితర కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. ఆలయ ఈవో అరవ రాధాకృష్ణ,ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త కసవరాజు వెంకట కృష్ణ మోహన్ లు భక్తులకు అన్ని అసౌకర్యాలు కల్పించడంజరిగింది అమ్మ వారిని దర్శించుకోవడానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయాన్ని విద్యుత్ దీపాలతో ప్రత్యేకంగా అలంకరించడం జరిగింది.

## నూతన గ్రామ పంచాయతీల ఏర్పాటుకు ప్రతిపాదనలు

– డీపీఓ శ్రీధర్ రెడ్డి



**నెల్లూరు కలెక్టరేట్, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త :** జిల్లాలో నూతన గ్రామపంచాయతీ ఏర్పాటుకు అవసరమైన ప్రతిపాదనలు పంపాలని జిల్లా పంచాయతీ అధికారి లక్కిరెడ్డి శ్రీధర్ రెడ్డి, ఎంపీడీవోలు, డిప్యూటీ ఎంపీడీవోలు, డివిజనల్ పంచాయతీ అధికారులను ఆదేశించారు. గ్రామ పంచాయతీలకు చెందిన పాలకుల పదవీకాలం 02.04.26తో ముగుస్తున్న నేపథ్యంలో గ్రామ పంచాయతీల విభజనకు నూతన గ్రామ పంచాయతీల ఏర్పాటుకు అక్టోబర్ 15వ తేదీలోగా ప్రభుత్వానికి ప్రతిపాదన పంపాల్సి ఉందన్నారు. ఈ నేపథ్యంలో గ్రామ పంచాయతీల విభజనకు, నూతన గ్రామ పంచాయతీల ఏర్పాటుకు స్పష్టమైన ప్రతిపాదనలను జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయానికి పంపాలన్నారు.

## పాలకపక్షం ప్రతిపక్షం కలిసి అభివృద్ధి పనులు చేద్దాం



**నెల్లూరు రూరల్, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త :** ఎన్నికలవేళ మాత్రమే రాజకీయ జెండా, అజెండాలు ప్రాధాన్యం సంతరించుకోవాలని, ఎన్నికలు లేని సమయంలో అధికారం, ప్రతిపక్షం అనే తేడా లేకుండా అభివృద్ధి కార్యక్రమాలలో భాగస్వాములుగా ముందుకు రావాలని జిల్లా ప్రజా పరిషత్ ఛైర్మెన్ ఆనం అరుణమ్మ, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అన్నారు. నేటి ఉదయం 12వ డివిజన్, చింతారెడ్డి పాలెంలో 26 లక్షల రూపాయల నిధులతో నిర్మించిన అంగన్వాడీ భవనాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఒక్క చింతారెడ్డి పాలెం గ్రామ అభివృద్ధి పనులకే కోటి రూపాయలు నిధులు కేటాయించామని తెలిపారు. గ్రామ ప్రజలకు మేలు చేసే రీతిలో అంగన్వాడీ భవనం సిద్ధమవ్వడానికి జిల్లా ప్రజా పరిషత్ ఛైర్మెన్ ఆనం అరుణమ్మ సహకారం అమోఘమని ఆయన అభినందించారు. అలాగే అంగన్వాడీ భవన నిర్మాణానికి 16 లక్షల రూపాయలు ఎంపీ నిధుల ద్వారా అందించిన నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ప్రజల కోసం తీసుకొచ్చే అభివృద్ధి కార్యక్రమాల్లో రాజకీయాలు అడ్డంకి కాకూడదని, గ్రామాభివృద్ధి దిశగా కలిసి పనిచేస్తేనే సమాజం ముందుకు సాగుతుందని ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి స్పష్టం చేశారు.

## రక్తభీజ వద అలంకారంలో జొన్నవాడ కామాక్షితాయి



**బుచ్చి సెప్టెంబర్ 24 ప్రభాతవార్త :** పవిత్రపుణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి సన్నిధిలో జరుగుతున్న శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అమ్మవారు రక్తభీజ వద అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు పెద్దఎత్తున అమ్మవారిని దర్శించుకొని తీర్ద ప్రసాదాలు స్వీకరించారు. ఈకార్యక్రమానికి ఉభయకర్తలుగా అద్దెపల్లి మస్తానయ్య,మరియు నెల్లూరుకి చెందిన వారి కుమారులు వ్యవహారించారు.

## ఉదయగిరి నూతన ఎంపీడీవోగా శ్రీనివాసులు బాధ్యతలు స్వీకరణ



**ఉదయగిరి, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉదయగిరి నూతన ఎంపీడీవోగా బి.శ్రీనివాసులు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన మార్కాపురం డిప్యూటీ ఎంపీడీవోగా పని చేసిన ఆయనకు ఇటీవల పదోన్నతి లభించింది. తన కార్యాలయం సిబ్బంది ఆయనకు స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు.ఎంపీడీఓ శ్రీనివాసులు మాట్లాడుతూ ఉదయగిరి మండల అభివృద్ధికి కృషి చేస్తానని ప్రజలు తమ సమస్యలను నేరుగా తన వద్దకు వచ్చి తెలియజే యవచ్చన్నారు. సమస్యల పైన వచ్చిన ప్రతి ఒక్కరికి మర్యా దపూర్వకంగా సమాధానం చేస్తానని ఆయన అన్నారు.

## శ్రీ కలుగోల శాంభవి దేవి ఆలయంలో శ్రీ లలిత పరమేశ్వరి దేవి అలంకారం



**కావలి, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త:** శ్రీ కలుగోళ శాంభవి దేవస్థానం నందు శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా బుధవారం శ్రీ లలిత పరమేశ్వరిదేవి అలంకారంలో భక్తులకు దర్శనం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా అర్చకులు అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు కనువిందు కలిగించారు. ఉదయం నుండి సాయంత్రం వరకు అభిషేకాలు, హోమాలు, అర్చనలు తదితర కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. అమ్మవారి ఉత్సవం సందర్భంగా ప్రతి సంవత్సరం ట్రాక్టర్ ద్వారా అమ్మవారిని ప్రదక్షిణలు చేయించడం జరిగేది. ఈ సంవత్సరం భక్తుల లాగుతూ అమ్మవారిని ప్రదక్షణలు చేయించడం భక్తులు ఆనందం వ్యక్తం చేశారు ఈ అవకాశం కల్పించిన ఆలయ ఈవో అరవ రాధాకృష్ణ,ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త కసవరాజు వెంకట కృష్ణ మోహన్ లకు భక్తులు, ప్రజలు ధన్యవాదాలు తెలియజేశారు. అమ్మవారిని దర్శించుకోవడానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించడం జరిగింది.

## పవన్ కళ్యాణ్ ఓజి చిత్ర విడుదల సందర్భంగా భారీ బైక్ ర్యాలీ



**కావలి, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త:** జనసేన పార్టీ అధినేత,పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన ఓ జి చిత్రం విడుదల సందర్భంగా బుధవారం కావలి నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు సిద్దు ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ బైక్ ర్యాలీ కావలి పట్టణంలోని ట్రంకు రోడ్డు లో ఉన్న భాష్యం స్కూల్ వద్ద నుంచి బృందావనం హౌసింగ్ కాలనీ కళ్యాణ మండపం వరకు అక్కడినుండి మానస థియేటర్ వరకు వేలాది మంది జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులతో భారీ బైక్ ర్యాలీని నిర్వహించడం జరిగింది.ట్రాక్టర్లో పవన్ కళ్యాణ్ భారీ కటౌట్ ను ఏర్పాటు చేసి ఓజీ, ఓజీ అంటూ అభిమానులు కేరింతలు కొడుతూ తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ ర్యాలీ పట్టణ ప్రజలను ఎంతగానో ఆకట్టుకోవడం జరిగింది.

## వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో శ్రీ అన్నపూర్ణాదేవి అలంకారం



**కావలి, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త:** కావలి శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానము నందు శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా బుధవారం శ్రీ అన్నపూర్ణాదేవి అలంకారంలో భక్తులకు దర్శనం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా అర్చకులు అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు కనువిందు కలిగించారు. ఉదయం నుండి సాయంత్రం వరకు కుంకుమార్చన, మహా మంగళహారతి, సంస్కృతిక కార్యక్రమాలు తదితర కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. ఆలయ కమిటీ సభ్యులు భక్తుల కు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లను చేపట్టడం జరిగింది అమ్మవారిని దర్శించుకోవడానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయాన్ని రకరకాల పుష్పాలతో,విద్యుత్ దీపాలతో ప్రత్యేకంగా అలంకరించడం జరిగింది.

## విద్యుత్ శాఖ నూతన సూపరింటెండింగ్ ఇంజనీర్ గా కె. రాఘవేంద్రము గారు నేడు పదవీ బాధ్యతలు స్వీకరణ



**నెల్లూరు, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త – వైద్యం :** మన నెల్లూరు వాసి శ్రీ కొండూరు రాఘవేంద్రం గారు శ్రీ సత్య సాయి జిల్లాలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా పనిచేస్తూ ప్రమోషన్ పై జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ గా విద్యుత్ భవన్ లో నూతన పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న శ్రీ వి.విజయన్ గారిని జనరల్ మేనేజర్ సోలార్ కార్పొరేట్ ఆఫీస్ తిరుపతికి బదిలీ చేయడం జరిగింది.కొండూరు రాఘవేంద్రం గారు నెల్లూరు జిల్లా లో జన్మించారు. 1991 లో అసిస్టెంట్ ఇంజనీర్ గా విద్యుత్ శాఖ లో ప్రవేశం, 2000 లో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా, 2013 లో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా పనిచేసారు.అసిస్టెంట్ ఇంజనీరుగా, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా ఆపరేషన్ విభాగాలలో కోవూరు, కావలి, ఆత్మకూరు లలో పనిచేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినియోగదారులకు నిరంతరాయ మెరుగైన విద్యుత్ అందించడం మొదటి ప్రాధాన్యతగా తీసుకుంటానని, వినియోగదారులకు సంతృప్తికర సేవలు అందిస్తానని, నాపై నమ్మకంతో నాకు బాధ్యతలు అప్పగించిన మేనేజ్మెంట్కు మరియు ప్రభుత్వానికి మంచి పేరు తీసుకువస్తానని, రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న విద్యుత్ సేవలనన్నింటిని ప్రజల్లోకి తీసుకెళ్లి రాష్ట్ర ప్రభుత్వం కు మంచి పేరు తెస్తామని, టీం వర్క్ గా పనిచేసి జిల్లాకు మంచి పేరు తీసుకొస్తామని తెలియజేశారు.జిల్లాలోని అధికారులు సిబ్బంది ట్రేడ్ యూనియన్ నాయకులు అసోసియేషన్ నాయకులు వారిని కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

## జాతీయస్థాయి యోగా పోటీలకు జడ్జిగా పద్మావతి నియామకం



**నెల్లూరు సిటీ, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త :** ఇటీవల పంజాబ్ స్టేట్ పాటియాలాలో జరిగిన జాతీయ స్థాయి జడ్జ్ వ్రాత పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన నెల్లూరు పట్టణానికి చెందిన యోగ టీచర్ పద్మావతిని సెప్టెంబర్ 28 నుండి అక్టోబర్ 1 వరకు విజయవాడలో జరగబోయే ఆరోవ జూనియర్, సీనియర్ సి కేటగిరి జాతీయ స్థాయి పోటీలకు పద్మావతిని జడ్జిగా నియమించారు. పద్మావతి నియామకం పట్ల యోగా క్రీడాకారులు , యోగ గురువులు, యోగ అసోసియేషన్ అభినందనలు తెలియజేశారు.

## నూతన జాయింట్ కలెక్టర్ ను కలిసిన దళిత నేతలు

– ఎస్సీ, ఎస్టీ భూ సమస్యలను పరిష్కరించాలని వినతి కొప్పాల రఘు



**నెల్లూరు కలెక్టరేట్, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త :** నెల్లూరు జిల్లా నూతన జాయింట్ కలెక్టర్ మొగలి వెంకటేశ్వర్లుతో బుధవారం మర్యాదపూర్వకంగా భేటీ అయి ఆయనను శాలువాతో ఘనంగా సన్మానిస్తున్న దళిత నేతలు జిల్లా విజిలెన్స్, మానిటరింగ్ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కమిటీ మాజీ సభ్యులు కొప్పాల రఘు, సీనియర్ నాయకులు ఇతర నేతలు, డివిఎంసి సభ్యులు. ఈ మేరకు కొప్పాల రఘు జాయింట్ కలెక్టర్ వారి దృష్టికి జిల్లావ్యాప్తంగా నెలకొని ఉన్న ఎస్సీ, ఎస్టీ వర్గాల భూ సమస్యలను, సత్వరమే పరిష్కరించాలని కోరారు. అదేవిధంగా కొన్ని ప్రాంతాలలో దళితవాడలకు స్మశాన స్థలాలను లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న వాటిని గుర్తించి భూములను ఏర్పాటు చేయాలని కోరారు. కొప్పాల రఘు వెంట సీనియర్ న్యాయవాది ఆరవ దొరస్వామి, దళిత నేత దుడ్డు రమేష్ బాబు, డివిఎంసి సభ్యులు శేషం సుదర్శన్, మత్స్యకార సంఘం రాష్ట్ర కన్వీనర్ చిన్న అంజిల్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేన యువజన జిల్లా విభాగం కన్వీనర్ ఏ రాజేష్, పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత మెగా కంటి వైద్య శిబిరం




**నెల్లూరు రూరల్, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త :** నెల్లూరు నగర వైఎస్ఆర్సీపీ ఇంచార్జ్ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు అనిల్‌కుమార్ యాదవ్ కాకాణి గోవర్ధన్ రెడ్డి సూచనలతో బుధవారం నెల్లూరు కోటమిట్ట కరెంట్ ఆఫీస్ సెంటర్ పక్కన ఉన్న వైఎస్ఆర్సీపీ ఆఫీసులో 42వ డివిజన్ వైఎస్ఆర్సీపీ అధ్యక్షుడు వైఎస్ఆర్సీపీ నెల్లూరు నగర మైనారిటీ అధ్యక్షులు అబ్దుల్ మస్తాన్ ఆధ్వర్యంలో, వాసన్ ఐ కేర్ హాస్పిటల్ వారి సహకారంతో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించబడింది. ఈ శిబిరంలో సుమారు 250 మంది ప్రజలు ఉచితంగా కంటి పరీక్షలు చేయించుకున్నారు. కంటి సమస్యలు ఉన్న వారికి ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ఉచిత కంటి ఆపరేషన్లు చేయిస్తామని అబ్దుల్ మస్తాన్ స్పష్టం చేశారు. అలాగే, అవసరమైన వారికి అబ్దుల్ మస్తాన్ సొంత నిధులతో ఉచిత మందులు అందజేయడం జరిగింది. ఈ వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన వాసన్ ఐ కేర్ హాస్పిటల్ వైద్య బృందానికి అబ్దుల్ మస్తాన్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## కూలిన ఫ్లెక్సీ.. తప్పిన ప్రమాదం



**కోవూరు, సెప్టెంబరు 24 ప్రభాతవార్త :** కోవూరులోని బజార్ సెంటర్‌లో బుధవారం ఈదురుగాలులకు ఫ్లెక్సీ పడిపోవడం జరిగింది. ఈ సంఘటన జరిగిన ప్రాంతంలో జన సంచారం లేకపోవడంతో ప్రమాదం తప్పింది. అదే కనుక ఆ సమయంలో ఎవరైనా ప్రజలు ఉంటే తలకు తీవ్రగాయం అయిఉండేదని స్థానికులు చెప్పారు. ఇప్పటికైనా ఫ్లెక్సీలు నాటేవారు అవి పడిపోకుండా గట్టి భద్రత చేపట్టాలని స్థానికులు పేర్కొన్నారు.

## మహిళ ఆరోగ్యంతో కుటుంబమంతా ఆరోగ్యం



**సైదాదువల్లి(రాపూరు),సెప్టంబరు24ప్రభాతవార్త :** మహిళలు ఆరోగ్యంగా వుంటే ఆ కుటుంబమంతా ఆరోగ్యంగా వుంటుందని రాపూరు లోకెటెడ్ పిహెచ్‌సి వైద్యాధాకారి సుదర్శన తెలిపారు. బుదవారం రాపూర పంచాయితీ పరిధిలోని సైదాదుపల్లి బిట్ 2 సచివాలయంలో స్వస్థ్ నారీ..స్వశక్తి పరివార్ కార్యక్రమంలో బాగంగా డాక్టర్ సుదర్శన మహిళలకు వైద్య పరిక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్బంగా డాక్టర్ సుదర్శన మాట్లాడుతూ ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం మహిళలు ఆరోగ్యంపై అవగాహన పెంచుకోవడం అన్నారు. మహిళలు ఆరోగ్యంగా వుంటే వారు తమ కుటుంబంలోని ప్రతి ఒక్కరి ఆరోగ్యపరిస్థితులను రక్షిస్తారని తెలిపారు. బాలింతలు, గర్బవతులు మంచి పౌష్టికాహారం తీసుకోవాలని, ప్రతి నెల ఆరోగ్య పరిక్షలను నిర్వహించుకోవాలన్నారు. గర్బవతులు,బాలింతలు మంచి ఆహారం తీసుకోని రక్తహీనతను నివారించాలన్నారు. ఇందుకు సంబందించిన ఐరన్ మాత్రలు, ఆకు కూరలు, పాలు, గుడ్లు తీసుకోవాలన్నారు. ప్రతి నెల పిఎంఎస్ఎంఎస్ కార్యక్రమానికి వెల్లి వైద్యపరిక్షలను నిర్వహించుకోవాలని కోరారు. మహిళ ఆరోగ్యంగా వున్నప్పుడే వారి కుటుంబం కూడా ఆరోగ్యంగా వుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భూపతి జయమ్మ, తెలుగుదేశం పార్టీ బిసి నాయకులు రాపూరు సొసైటీ మాజీ ఛైర్మన్ బత్తిన శ్రీహరి రెడ్డి, చిలకా ప్రసాద్ రెడ్డి, రాపూరు సెక్టార్ ఐసిడిఎస్ సూపర్ వైజర్ రాధిక, అంగన్‌వాడీ కార్యకర్త మాధవి, సిహెచ్ఓ రత్న, ఆరోగ్య కార్యకర్త రాజ్యలక్ష్మీ, పలువరు ఆరోగ్య సిబ్బంది, అశాలు, తదితరులున్నారు. పలువురు ఆరోగ్య కార్యకర్తలు, వైద్య సిబ్బంది, ఆశాలు, ప్రజలు తదితరులున్నారు.

## గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోండి



**మర్రిపాడు ,సెప్టెంబరు24,ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల విద్యార్థులకు ఈనెల 22నుండి అక్టోబరు 2వ తదేఈ వరకు దసరా సెలవులు ప్రకటించింది ఈసందర్భంగా మర్రిపాడు విద్యార్థులు మండల కేంద్రంలోని గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారని గ్రంథాలయాధికారి దివాణపు నారాయణరావు సంతోషం వ్యక్తం చేశారు. పాఠశాలలు ఉన్నప్పుడు నిత్యం హోంవర్క్, స్టడీ అవర్స్‌తో బిజిబిజీగా గడిపిన విద్యార్థులు ఈసెలవుల్లో గ్రంథాలయ పుస్తక పఠనంపై దృష్టి సారించడం శుభపరిణామమన్నారు. ఇలాగే ప్రతి తల్లిదండ్రి తమ చిన్నారులను గ్రంథాలయానికి వచ్చేలా ప్రోత్సహించాలని తద్వారా చెడు తిరుగుళ్ళు, సెల్‌ఫోన్‌లకు దూరం చేయడంతోపఠనా శక్తి పెపొంది ంచుకుంటారన్నారు.

## ఎస్విపాలెం లో ఆధార్ క్యాంపు



**బిట్రగుంట సెప్టెంబర్ 24 ప్రభాతవార్త:** బోగోలు మండలం ఎస్విపాలెం లో బుధవారం ఆధార్ ప్రత్యేక క్యాంపు నిర్వహించినట్లు ఎంపీడీఓ సుబ్రహ్మణ్యం తెలిపారు. ఈ క్యాంపు లో ఆధార్ కార్డు లో సవరణలు చేసినట్లు తెలిపారు. ఆయా గ్రామాలలో జరిగే ఈ క్యాంపు లను సద్విని యోగం చేసుకోవాలని సూచించారు.

## కావలిలో మరల మొదలైన చోరీలు



**కావలి, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త:** కావలి పట్టణంలో చోరీలు పరంపర మొదలయ్యింది. కావలి ఉదయగిరి బ్రిడ్జి సెంటర్ వద్ద ఉన్న శ్రీ లక్ష్మీ వెంకటరామ ప్రొవిజన్స్ మరియు సిటిఏజెన్సీలలో మంగళవారం రాత్రి గుర్తుతెలియని దుండగులు చోరీకి పాల్పడ్డారు. బుధవారం ఉదయం దుకాణాన్ని తీసేందుకు వచ్చిన యజమానులు తాత శ్రీనివాసులు, తాత చందు లు షట్టర్ తాళాలు తొలగించి ఉండడాన్ని గుర్తించి కావలి ఒకటో పట్టణ పోలీసులకు సమాచారం అందించడం జరిగింది. దుకాణాల లోపలికి వెళ్లి చూడగా సుమారు లక్ష రూపాయల వరకు చోరీ చేసినట్లు బాధితులు తెలియజేశారు. చోరీకి గురైన దుకాణాలను సంబంధిత డిపార్ట్మెంట్ వారు మరియు ఒకటవ పట్టణ ఎస్ఐ సుమన్ పరిశీలించడం జరిగింది. ఎస్సై సుమన్ వేలిముద్రలు సేకరణలను చేయించడం జరిగింది.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలియజేశారు. చోరీకి గురైన శ్రీ లక్ష్మీ వెంకటరామ ప్రొవిజన్స్ దుకాణాన్ని కావలి కిరాణా మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు బలస ప్రసాద్, గౌరవాధ్యక్షులు తిరుపాలు, కోశాధికారి శ్రీకాంత్ లు పరిశీలించి బాధితులకి న్యాయం చేయాలని డిపార్ట్మెంట్ వారిని, ఎస్సై సుమన్ ని కోరడం జరిగింది. విషయం తెలుసుకున్న కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకటకృష్ణారెడ్డి అసోసియేషన్ అధ్యక్షులు బలస ప్రసాద్ ని చోరీ సంఘటన గురించి వివరాలు అడిగి తెలుసుకోవడం జరిగింది.

## శాసనమండలిలో వైద్య విద్యార్థుల కోసం ఆరోగ్య శాఖ మంత్రితో పోరాడిన ఎమ్మెల్సీ



**నెల్లూరు రూరల్, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త :** వైద్య విద్యను పూర్తి చేయాలని ఎంతోమంది విద్యార్థులు కలలు కంటుంటారని ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం శాసన మండలిలో వైద్య విద్యార్థుల కోసం ఆరోగ్య శాఖ మంత్రిలో మాట్లాడారు. ఈ క్రమంలో కొంత మంది విద్యార్థులు మన రాష్ట్రంలో వైద్య విద్యకు సంబంధించి సీట్లు తక్కువగా ఉండటం మూలంగా ఇతర దేశాలకు వెళ్లి చదువుకోవడం అందరం చూస్తున్నామన్నారు. ఇలా ఇతర దేశాల్లో వైద్య విద్యను అభ్యసించే వారి సంఖ్య ఆంధ్రప్రదేశ్ నుంచి కూడా ఎక్కువగానే ఉందన్నారు. ఇదే క్రమంలో మన రాష్ట్రానికి చెందిన 700 మంది విద్యార్థులు ఇతర దేశాల్లో వైద్య విద్యను పూర్తి చేసుకొని, పర్మినెంట్ రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ లభించక ఎన్నో ఇబ్బందులు పడుతూ కోర్టులు చుట్టూ తిరుగుతూ, రోడ్లమీదకి వచ్చి ఏ విధంగా ధర్నాలు చేస్తున్నారో మనందరం చూస్తున్నామని, ఇది ఎంతో బాధాకరమన్నారు. అయితే ఇలా ఫారెన్ నుంచి వైద్య విద్యను పూర్తి చేసిన విద్యార్థులు ఇండియాకు వచ్చిన తర్వాత ఎఫ్ఎంజిఈ పరీక్ష రాసి ఏడాది పాటు ఇంటెన్షిప్ కోర్స్ పూర్తి చేసి పర్మినెంట్ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ పొందాల్సి ఉంటుందన్నారు. అయితే కోవిడ్ ప్యాండమిక్ సమయంలో విదేశాల్లో వైద్య విద్యను అభ్యసిస్తున్న 700 మంది విద్యార్థులు మన దేశానికి వచ్చేయడం జరిగిందన్నారు. ఇలా వచ్చిన విద్యార్థులందరికీ ఆన్ లైన్ తరగతులకు అర్హత ఉంటుందని నేషనల్ మెడికల్ కౌన్సిల్ చెప్పిందన్నారు. అయితే కోవిడ్ ముగిసిన తర్వాత వారందరికీ, నేరుగా తరగతులు నిర్వహించాలని నేషనల్ మెడికల్ కౌన్సిల్ పేర్కొందని ఆ విధంగా విద్యార్థులు కూడా తరగతులు పూర్తి చేశారని తెలిపారు. అక్కడ చదువుకున్న విద్యార్థులు అందరూ విజయవంతంగా వైద్య విద్యను పూర్తి చేసినట్టుగా, అక్కడ విద్యాసంస్థలు సర్టిఫికెట్ కూడా ఇవ్వడం జరిగిందన్నారు. అయితే ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం ఎక్కడా లేని విధంగా నేషనల్ మెడికల్ కౌన్సిల్ ఒక రూల్ పాస్ చేసిందని, కోవిడ్ సమయంలో విద్యార్థులు ఒక సంవత్సరం చదువలేకపోయారు. కనుక ఒక సంవత్సరం అదనంగా వైద్య విద్యను అభ్యసించాలని రూల్ పెట్టిందని చెబుతున్నారు. కానీ వాస్తవంగా ఎన్ఎంసి చెప్పింది ఒక సంవత్సరం తరగతులు నిర్వహించమని కాదని విద్యార్థులు మిస్ అయిన తరగతులు మాత్రమే నిర్వహించాలని తెలిపిందన్నారు. కానీ అవేమీ రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకుండా రెండేళ్ల కానీ, లేదా మూడేళ్ల కానీ, ఇక్కడ తిరిగి మీరు వైద్య విద్యను అభ్యసించాల్సి ఉంటుందని చెప్పడం దారుణమన్నారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో వైద్య విద్యను పూర్తి చేసి కూడా ఎంతోమంది విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకోలేక.. ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఉదాహరణగా అరుణ్ సాయి అనే విద్యార్థి ఇంటెన్షిప్‌కు ఏపీలో దరఖాస్తు చేసుకుంటే 2 సంవత్సరాలు కోర్సు చేయాల్సి ఉంటుందని చెప్పగా అదే తెలంగాణలో అప్లై చేసుకుంటే, ఏడాది మాత్రమే కోర్సు పూర్తి చేస్తే.. సరిపోతుందని తెలియజేయడంతో, విద్యార్థులు అయోమయంకి గురవుతున్నారని తెలిపారు. అలాగే చామల్య వైష్ణవి అనే విద్యార్థికి, మన దగ్గర మూడు సంవత్సరాలు చదవాలని లెటర్ ఇవ్వగా, ఇదే విద్యార్థికి కర్ణాటక సిద్దగంజ కళాశాలలో ఏడాది మాత్రమే చదివితే సరిపోతుంది అని.. చెప్పిన లెటర్స్ ను శాసనమండలి సాక్షిగా సభకు అందజేశారు. ఇలా మన రాష్ట్రానికి చెందిన అర్చన, మౌనిషా అనే విద్యార్థులు తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలలో ఏడాది మాత్రమే తరగతులు పూర్తిచేసి పర్మినెంట్ రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ పొందిన వివరాలను శాసనమండలికి అందజేశారు. ఇలా ఏపీలో అధికారుల నిర్లక్ష్యం కారణంగా, విదేశాల్లో వైద్య విద్యను అభ్యసించిన విద్యార్థులు.. తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. కోర్టు కూడా ఈ విషయంలో విద్యార్థులకు బాసటగా కోవిడ్ ప్యాండమిక్ సమయంలో ఉన్న రూల్స్‌ను బేస్ చేసుకుని, విద్యార్థులకు పర్మినెంట్ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ ఇవ్వాలని తెలిపిందన్నారు. కానీ అధికారులు కోర్టు ఆర్డర్‌ను పట్టించుకోకుండా 2021 తర్వాత వచ్చిన రూల్స్‌ను మాత్రమే పరిగణలోకి తీసుకొని విద్యార్థులకు అన్యాయం చేస్తున్నారని అన్నారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం తమ తప్పును కప్పిపుచ్చుకునే విధంగా ఆనాటి పరిస్థితుల్లో ఏడాది మాత్రం సరిపోతుందని మేము ఆర్డర్స్ ఇచ్చాము, కానీ మారిన రూల్స్ కు అనుగుణంగా విద్యార్థులు రెండు సంవత్సరాలు తప్పనిసరిగా ఇంటెన్షిప్ కోర్స్ పూర్తిచేయాలని ఆర్డర్ కాపీలో పేర్కొనడం దుర్మార్గమన్నారు. వైద్య విద్యార్థులకు పర్మనెంట్ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ ఇచ్చే విషయంలో ఆంధ్రప్రదేశ్‌లో అధికారులు ఎక్కడో తప్పు చేస్తున్నారని, ప్రభుత్వం దాన్ని సరిదిద్ది, 700 మంది వైద్య విద్యార్థులకు పర్మనెంట్ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్‌ను అందించాలని ప్రభుత్వాన్ని కోరారు.

## బాధ్యతగా విధులు నిర్వహించాలి



**కోవూరు, సెప్టెంబరు 24 ప్రభాతవార్త :** గ్రామ స్థాయిలో ఉండే పేదలకు అవసరమైన కనీస అవసరాలు తీర్చుకోలేని కుటుంబాలను అందరితో సమానంగా తీసుకువచ్చేందుకు పీ-4 కార్యక్రమం ఉపయోగ పడుతుందని ఎంపీడీవో శ్రీహరిరెడ్డి అన్నారు. కోవూరులోని మండల పరిషత్ సమావేశ మందిరంలో పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బందికి పీ-4పై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సచివాలయ ఉద్యోగికి 10 నుంచి 20 కుటుంబాలను ఇవ్వడం జరిగిందని, వారంతా సూక్ష్మస్థాయిలో వారి వారి వివరాలను గుర్తించి యాప్‌లో నమోదు చేయాలన్నారు. అదేవిధంగా ప్రతి సచివాలయ ఉద్యోగి తమకు కేటాయించిన విధులు, బాధ్యతలు సక్రమంగా నిర్వహించాలన్నారు. ముఖ్యంగా ప్రభుత్వం నిర్దేశించిన వేళలకు హాజరై వారికి ఇచ్చిన బాధ్యతలను సక్రమంగా నిర్వహించాలన్నారు. ఈ సందర్భంగా వీడియో ద్వారా పలు విషయాలపై వారికి అవగాహన కల్పించే కార్యక్రమాన్ని నిర్వహించారు.

## నూతన టెక్నాలజీని అందిపుచ్చుకోవాలి




**కోవూరు, సెప్టెంబరు 24 ప్రభాతవార్త :** మారుతున్న కాలానికి అనుగుణంగా ఇంజనీరింగ్‌లో వస్తున్న నూతన సాంకేతిక పద్ధతులను విద్యార్థులు పూర్తిస్థాయిలో అవగాహన చేసుకోవాలని డైరెక్టర్ డాక్టర్ జి. సుబ్బారావు అన్నారు. కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో సివిల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో రివిట్ ఆర్కిటెక్చర్ యూజింగ్ బిమ్ అనే అంశంపై వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అకడమిక్స్ ఇండస్ట్రీ అవసరాల మధ్యగల అంతరాయాలను తగ్గించడంలో ఇటువంటి వర్క్‌షాప్‌లు నిర్మాణ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువస్తుందన్నారు. ఇటువంటి సదస్సులను విద్యార్థులు పూర్తిస్థాయిలో అవగాహన చేసుకుంటే భవిష్యత్తులో వారికి ఎంతో ఉపయోగకరంగా ఉంటాయన్నారు. ఈ సదస్సును ఐఐసీ ఆయియాన్ టెక్నాలజీస్ ఢిల్లీ సహకారంతో నిర్వహించడం జరిగిందని డీన్ డాక్టర్ పి. చక్రపాణి ఈ సందర్భంగా తెలిపారు. ఈకార్యక్రమంలో సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి ఉమా సాయి, కోఆర్డినేటర్ వి. రాధాకృష్ణ, తదితరులు ఉన్నారు.

## శ్రీ రాముడు పితృవాక్య పరిపాలకుడు



**కోవూరు,సెప్టెంబరు24ప్రభాతవార్త :**సీతారామ కళ్యాణం తర్వాత పరమానందం పొందిన దశరథ మహారాజు తన పెద్ద కుమారుడు అయిన శ్రీరాముడిని యువరాజుగా చేయాలని సంకల్పించారని సత్యానంద ఆశ్రమ పండితులు అవధాని కోట రాజశేఖర్ తెలిపారు. కోవూరు మండలం ఇనమడుగు గ్రామంలో వెలసి ఉన్న శ్రీ సత్యానంద ఆశ్రమంలో శరన్నవరాత్రులు భగవాన్ సత్యానంద మహర్షుల వారి 29వ ఆరాధనోత్సవాలను పురస్కరించుకుని బుధవారం అవధాని కోట రాజశేఖర్ ఆధ్వర్యంలో శ్రీమద్‌రామాయణ ప్రవచనం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పురోహితులు మంత్రుల ఆమోదంతో శ్రీరామ పట్టాభిషేకం నిర్ణయాన్ని దశరథ మహారాజు ప్రకటించారన్నారు. మందర మాటలు విన్న కైకేయి, రామునికి వనవాసము, భరతునికి పట్టాభిషేకం చేయాలని రెండు వరాలను దశరథ మహారాజును కోరగా.. విధిలేక ఆయన అంగీకరించారన్నారు. పితృవాక్య పరిపాలకుడు అయిన శ్రీరామ చంద్రుడు తండ్రి మాటలను కాదనలేక వనవాసానికి బయలుదేరారన్నారు. శ్రీరామ చంద్రుడు తన తండ్రిని సత్యవంతుని చేసేందుకు గానూ 14 సంవత్సరాల పాటు వనవాసం చేసేందుకు నిశ్చయించుకున్నాడన్నారు. రాముడు అడవులకు బయలుదేరగానే అయోధ్యనగర ప్రజలంతా శ్రీరాముని అనుసరించారన్నారు. రాముడు ఎంతటి ప్రజాబలం కలవాడో ఈ సంఘటన ద్వారా ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు. అటువంటి మహనీయమైన ఘట్టాలతో ఉన్న శ్రీమద్ రామాయణం లోని అయోధ్య కాండ విశేషాలను ఈ సందర్భంగా ఆయన భక్తులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ పీఠాధిపతి శ్రీహరి తీర్థ స్వామీజీ, శ్రీ పురుషోత్తమ స్వామీజీ, రామతీర్థ స్వామీజీ, ఆశ్రమ కార్యదర్శి నాగేశ్వరరావు, చుట్టుపక్కల ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నారాయణలో ఘనంగా ఎన్ఎస్ఎస్ దినోత్సవం



**నెల్లూరు, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త -వైద్యం :** నారాయణ మెడికల్ కాలేజీ, హాస్పిటల్‌లో ఎన్ఎస్ఎస్ విభాగం దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. నారాయన మెడికల్ కాలేజీలోని అవాటమి లెక్చర్ గ్యాలరీ నందు ఈ కార్యక్రమాన్ని నారాయణ వైద్య విద్యా సంస్థల డీన్ డాక్టర్ పి.శ్రీనివాసులురెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ సేవా పథకం విద్యార్థుల వ్యక్తిత్వ వికాసం కోసం, స్వచ్ఛందంగా సమాజానికి సేవ చేయాలనే ఉద్దేశంతో భారత ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రారంభించిందన్నారు. నారాయణ మెడికల్ కాలేజీలోని ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో అనేక అవగాహన కార్యక్రమాను విజయవంతంగా నిర్వహిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ ఫ్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ కార్తీక్‌ను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం 2024 -25 సంవత్సరం ఉత్తమ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లుగా ఎంపికైన డాక్టర్ వైదేహి డాక్టర్ నరసింహులను మెమొంటోలతో సత్కరించారు. కార్యక్రమంలో పాల్గొన్న అందరితో ఎన్ఎస్ఎస్ ఫ్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ కార్తీక్ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం నారాయణ వైద్య విద్యా సంస్థల డీన్ డాక్టర్ పి.శ్రీనివసాఉలురెడ్డిని ఎన్ఎస్ఎస్ సభ్యులందరూ శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ మెడిసిన్ వైద్యులు డాక్టర్ కుమార్, మైక్రోబయాలజి వైద్యులు డాక్టర్ వసుంధర, ఎన్ఎస్ఎస్ సభ్యులు డాక్టర్ అలీ, డాక్టర్ యశోవర్ధన్, నారాయణ హాస్పిటల్ ఏజీఎం ఏసీ శేఖర్‌రెడ్డి, ఇతర వైద్యులు, వైద్య విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నారాయణ మెడికల్ కాలేజీలో ర్యాగింగ్ వ్యతిరేక ఓరియంటేషన్ కార్యక్రమం



**నెల్లూరు, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త -వైద్యం :** ఎంబీబీఎస్ -2025-26 మొదటి సంవత్సరం చదివే విద్యార్థులకు ఫౌండేషన్ కోర్సులో భాగంగా స్థానిక పోలీసు డిపార్టుమెంట్ వారి సహకారంతో ర్యాగింగ్ వ్యతిరేక చర్యలపై ఓరియంటేషన్ కార్యక్రమాన్ని నారాయణ మెడికల్ కళాశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నారాయణ వైద్య విద్యా సంస్థల డీన్ డాక్టర్ పి.శ్రీనివాసులరెడ్డి అతిథులను స్వాగతించి, నారాయణ మెడికల్ కళాశాలలో ర్యాగింగ్ రహిత క్యాంపస్‌గా ఉండేందుకు తసీఉకున్న చర్యల గురించి వివరించారు. నెల్లూరులోని ఉమన్ పోలీసు స్టేషన్ సీఐ సీహెచ్ కృష్ణారెడ్డి ర్యాగింగ్ వ్యతిరేక చట్టం, సెక్షన్లు, చట్టపరమైన శిక్షల గురించి వివరించారు. నెల్లూరులోని పోలీసు స్టేషన్ సీఐ టి.వెంకట సుబ్బారావు ర్యాగింగ్ అంటే ఏమిటి అనే అంశంపై ప్రసంగించారు. యదార్థ సూంఘటనలను ఉదాహరణలుగా చెప్పి ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో నారాయణ వైద్య కళాశాల ఏవో సందేష్ రైకర్, చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ జి.నాగిరెడ్డి, షేక్ బాజీ, విజిలెన్స్ ఆఫీసర్ కేఆర్ రామశేషన్ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్యంపై దృష్టి సారించిన పంచాయతీ



**వింజమూరు, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త :** వింజమూరు పంచాయతీలో పారిశుధ్యం మెరుగుకై పంచాయతీ దృష్టి సారించింది ఎంపీడీవో కే.శ్రీనివాస్‌రెడ్డి ఈవోపీఆర్డీ మేజర్ పంచాయతీ కార్యదర్శి కే.రామారావు ప్రత్యేకంగా పరిసరాలను పరిశీలించి చెత్తను తొలగించేందుకు చర్యలు చేపట్టారు. స్థానిక పోలీసు స్టేషన్ సమీపంలో మురుగుకాలువ పూడిక తీయించారు. సమీపంలో ఉన్న చెత్తను తొలగించే విధంగా చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో పారిశుధ్యం మెరుగుపరిచేందుకు తగిన జాగ్రత్తలు వహిస్తూ యుద్ధప్రాతిపదికన చెత్తను తొలగించేందుకు తగిన విధంగా ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. ఆరోగ్యమే మహాభాగ్యం అన్న విధంగా పట్టణ ప్రజలు ఆరోగ్యదాయకంగా ఉండాలన్నారు. స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టి పరిసరాలను పరిశుభ్రం చేయిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మద్దూరు రాజగోపాల్‌రెడ్డి, పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

## ఆధార్ సేవలను వినియగించుకోండి



**వింజమూరు, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త :** వింజమూరు మండల పరిషత్ కార్యాలయంలో ఆధార్ అప్డేట్ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో కే.శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. మండల ప్రజలు ఆధార్ సేవలను సద్విని యోగపరుచుకోవాలన్నారు. ఐదు సంవత్సరాలు పైబడిన వారికి ఆధార్ బయోమెట్రిక్ అప్డేట్ చేయించుకునే అవకాశం ఉందన్నారు. అలాగే ఆధార్ సంబంధించిన ఇతర అంశాలను కూడా పరిష్కరించుకోవచ్చని తెలిపారు. కావున మండలంలోని ప్రజలందరూ తమ ఆధార్ కార్డు అప్డేట్ అవకాశాలను సద్విని యోగపరుచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం 26వ తేదీ వరకు ఉంటుందని తెలిపారు.

## పర్యావరణాన్ని పచ్చదనంతో నింపండి

– మొక్కలు నాటిన ఎస్‌బీఐ మేనేజర్



**వింజమూరు, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త :** పర్యావరణాన్ని పచ్చదనంతో నింపాలనే ఉద్దేశంతో స్థానిక స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖ చీఫ్ మేనేజర్ వై.రామకృష్ణ బుధవారం స్థానిక పాతూరులోని ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎస్‌బీఐ చీఫ్ మేనేజర్ మాట్లాడుతూ పచ్చదనం, పరిశుభ్రత అంటే పర్యావరణాన్ని పచ్చగా ఉంచడం మొక్కలు నాటడం పెంచడం చేసినట్లయితే పచ్చదనంతో నిండుతుందన్నారు. స్వచ్ఛ భారత్ కార్యక్రమం ద్వారా గ్రామాలలో పట్టణాల్లో ప్రభుత్వం మొక్కలు నాటడం పరిశుభ్రత చెత్త నిర్వహణ అనేక అంశాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తుందన్నారు. పర్యావరణ పరిరక్షణ వాతావరణాన్ని పరిరక్షించడంలో సహాయపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు తొట్టెంపూడి శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు జూపల్లి వెంకటేశ్వర్లు, ఏ.చంద్రన్, పి.కొండారెడ్డి, ఎం.తిరుపాల్‌రెడ్డి, స్థానిక నాయకులు షేక్ అబ్దుల్ నబీ తదితరులు ఉన్నారు.

## రక్తదానం .. మరొకరికి ప్రాణదానంతో సమానం





**కోవూరు,సెప్టెంబరు24ప్రభాతవార్త:** రక్తదానం చేయడం అనేది మరొకరికి ప్రాణదానంతో సమానమని బీజేపీ అధ్యక్షుడు వంశీధర్‌రెడ్డి తెలిపారు. కోవూరులోని మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో ప్రధాన మంత్రి నరేంద్రమోడీ 75వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని పక్షోత్సవాల్లో భాగంగా బుధవారం మండల పార్టీ అధ్యక్షుడు పోలిశెట్టి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత రక్తదానం చేస్తే బలహీనపడతారనే అపోహ ఉందని అది సరికాదన్నారు. 18 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరూ రక్తదానం చేయవచ్చన్నారు. మన దేశంలో మన ప్రాంతాల్లో ఉత్పత్తి అయ్యే వస్తువులు కొనుగోలు చేసి మన దేశ అభివృద్ధికి తోడ్పడాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ప్రధానమంత్రి మోడీ ప్రవేశపెట్టిన జీఎస్‌టీ విధానం పేద ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. గాంధీ జయంతి సందర్భంగా ప్రతి ఒక్కరూ స్వదేశీ తయారు చేసే వస్తువులనే కొనుగోలు చేయాలని, ఆ రోజు స్వదేశీ వస్తువుల స్టాల్స్ కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ ఇండ్ల వెంకట రాఘవేంద్ర, కోవూరు ఇన్‌చార్జి దాసరి ప్రసాద్, పలు సూచనలు చేశారు. అంతకుముందు ఈ శిబిరాన్ని బీజేపీ జిల్లా అధ్యక్షుడు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు రఘురామయ్య, బాలకృష్ణ, వంశీకృష్ణ, మురళి, మల్లికార్జున, శ్రీహరి, చక్రవర్తి, తదితరులు ఉన్నారు.

## సి విటమిన్ ఉన్న పదార్థాలపై దృష్టి పెట్టాలి



**కోవూరు, సెప్టెంబరు 24 ప్రభాతవార్త :** అంగన్‌వాడి కేంద్రాల పరిధిలో ఉన్న గర్భవతులు, బాలింతలు తప్పని సరిగా పౌష్టికాహారం తీసుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ప్రమీల అన్నారు. కోవూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని ఇనమడుగు సెక్టార్ లేగుంటపాడు అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం పోషణ మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో లభించే ఆకుకూరలు, కాయగూరలు, సీజనల్ ఫ్రూట్స్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ముఖ్యంగా సి విటమిన్ ఎక్కువగా ఉండే పదార్థాలపై గర్భవతులు తగు దృష్టి పెట్టాలన్నారు. ఈ సందర్భంగా చిరుధాన్యాలతో తయారు చేసిన పౌష్టికాహార స్టాల్స్‌ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు సుజాతమ్మ, మనీషా, గర్భవతులు, బాలింతలు ఉన్నారు.

## నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా అన్నపూర్ణ దేవి

**బిట్రగుంట సెప్టెంబర్ 24 ప్రభాతవార్త:** బోగోలు మండలం విశ్వనాథరావుపేట లోని శ్రీ రామలింగేశ్వరస్వామి దేవస్థానం లో నవరాత్రి ఉత్సవాలలో భాగంగా రాజరాజేశ్వరి దేవిని అన్నపూర్ణ దేవి అలంకరణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.






















## శ్రీ ధాన్యలక్ష్మీ దేవిగా ఆధిలక్ష్మీ అమ్మవారు



**పెంచలకోన(రాపూరు), సెప్టంబరు 24ప్రభాత వార్త** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెం చలకోనలో శ్రీ పెనుశిల లక్ష్మీనృసింహ స్వామి వారి పట్టమహిషి అయిన శ్రీ అధిలక్ష్మీ అమ్మ వారికి నిర్వహిస్తున శరన్నవరాత్రి ఉత్సవాలు మూడవ రోజైన బుదవారం అమ్మవారికి శ్రీ ధాన్యలక్ష్మీ దేవి అలంకారం నిర్వహించారు. ఇందులో బాగంగా ఉదయం అమ్మవారి మూల మూర్తికి పట్టువస్త్రాల సమర్పణ, పూలాంగి సేవ నిర్వహించారు. తదుపరి అమ్మవారి ఉత్సవ మూర్తికి పాలు,పెరుగు, నెయ్యి,తేనే, పంచదార, పలు రకాలైన సుగంధ ద్రవ్యాలు, పండ్ల రసాలతో ప్రత్యేకంగా స్నపన తిరుమం జనం(అభిషేకం), నిర్వహించారు. అమ్మవారి మూలమూర్తికి పూలాంగి సేవ, సామూహిక కుంకుమార్చన నిర్వహించారు. అనంతరం అమ్మవారికి పద్మపీఠోత్సవం, ఆస్థాన సేవ నిర్వహించారు. తదుపరి అమ్మవారికి ఆధిలక్ష్మీ దేవి అలంకరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉప కమీషనర్ పోరెడ్డి శ్రీనివాసుల రెడ్డి, సీనియర్ సహాయకుడు పాలవల్లి లక్ష్మీ నారాయణ, ఆలయ ప్రధానార్చకులు గుండ్లూరు రామయ్య స్వామి, పెంచల పెంచలయ్య స్వామి, ముఖ్య అర్చక స్వామి గుండ్లూరు శశి స్వామి, మధు స్వామి,వినోద్ స్వామి, వర్ధన్ స్వామి, వెంకట బాలజీ స్వామి, సాయి స్వామి, నాగరాజు స్వాములు,ఉభయకర్తలుగా సరుపూరు ప్రసాద్ నాయుడు, మాలతీ శరణ్య, పెనుబర్తి గ్రామానికి చెందిన బులగాకుల మధుసూధన్ రెడ్డి, సుప్రియ, రావూరు మల్లిఖార్జున గీతా సరస్వతిలు వ్యవహించారు. పెద్ద ఎత్తున భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గోని శ్రీ ధాన్యలక్ష్మీ దేవి అలంకారంలోని ఆదిలక్ష్మీ అమ్మవారిని దర్శించుకోని పూజలు నిర్వహించారు.

## ఏపీ శాసనమండలి చైర్మన్ స్థానంలో బీద రవిచంద్ర యాదవ్



**నెల్లూరు, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త వైద్యం** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలిలో ప్యానెల్ స్పీకర్‌గా ఎమ్మెల్సీ బీద రవిచంద్ర వ్యవహారించారు. 5వ రోజు శాసనమండలిలో( బుధవారం) ప్యానెల్ స్పీకర్‌గా వ్యవహారించి స్పీకర్ కుర్చీ నుంచి సభా కార్యక్రమాలను నడిపించారు. సభలో జరిగే చర్చలను శాంతంగా వినిపిస్తూ సభ్యుల అభిప్రా యాలకు సమాన అవకాశమిస్తూ అధికార ప్రతిపక్ష సభ్యుల చర్చలు సజావుగా కొనసాగేలా చూశారు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కనీస వేతనాల సలహా బోర్డు చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన పెళ్లకూరు



**నెల్లూరు, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త -వైద్యం** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కనీస వేతనాల సలహా బోర్డు చైర్మన్‌గా పెళ్లకూరు శ్రీనివాసులురెడ్డి బుధవారం విజయవాడ సీతారామపురం లేబర్ కమీషనర్ కార్యాలయంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా మీడియాతో ఆయన మాట్లాడుతూ సీఎం నారా చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, తనపై నమ్మకం ఉంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కనీస వేతనాల సలహా చైర్మన్‌గా నన్ను ఎంపిక చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. వ్యాపారులకు, కార్మికులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తన వంతు బాధ్యత ఎవరికి ఇబ్బంది లేకుండా బాధ్యతగా వ్యవహారిస్తారన్నారు. ఈ ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో ఆయనకు శుభాకాంక్షలు తెలిపేందుకు పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొని పుష్పగుచ్చాలు అందించారు. అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పెళ్లకూరుకు అభినందనలు తెలిపిన సోమిరెడ్డి



**నెల్లూరు, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త -వైద్యం** ఏపీ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్ పెళ్లకూరు శ్రీనివాసులురెడ్డి ప్రమాణ స్వీకారోత్సవంలో సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పాల్గొని అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసులురెడ్డికి సోమిరెడ్డి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## జిల్లా కలెక్టర్‌ను కలిసిన సొసైటీ చైర్మన్



**నెల్లూరు కలెక్టరేట్, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త** వింజమూరు సొసైటీ చైర్మన్ చల్లా వెంకటేశ్వర్లు యాదవ్ బుధవారం జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లాను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన సొసైటీ అభివృద్ధికి తగిన విధంగా సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా పని చేసే ప్రభుత్వంలో రైతుకు అవసరమైన సేవలను అందించే విధంగా సహాయం అందించాలని కోరారు.

## అంగరంగ వైభవంగా కలశాల ఊరేగింపు



**కోవూరు, సెప్టెంబరు24 ప్రభాతవార్త : :** దేవీ నవరాత్రి ఉత్సవాల సందర్భంగాకోవూరులో వెలసి ఉన్న గ్రామ దేవత నాగవరపమ్మ దేవస్థానంలో బుధవారం అమ్మ వారికి ఆలయ ప్రధాన అర్చకులు సుబ్బరామయ్య ఆధ్వర్యంలో అభిషేక పూజలు సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.బుధవారం అమ్మవారు బా లాత్రిపుర సుందరి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈసందర్భంగా బుధవారం ఉభయకర్తలు వడ్డిపాలెం గ్రామస్తులు వేకువజామునే మహిళలుఎర్రచీరలు ధరించి 108కలశాలతో ప్రత్యేక ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రకాల విచిత్ర వేషాలతో స్థానిక వడ్డిపాలెం నుంచి కోవూరు ప్రధాన రహదారి మీదుగా దేవస్థానం వరకు చేరుకుంది. ఈ సందర్భంగా వారు ప్రత్యేక పూజలు నిర్వహించి భారీ స్థాయిలో అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. వడ్డి పాలెం, గ్రామస్తులు , వడ్డెర సంఘం నాయకులు తురకా భాస్కర్, బెల్లంకొండ విజయ్, రాపూరు కుమార్, బెల్లంకొండ గోపి, ,ఆలయ నిర్వాహక కమిటీ సభ్యులు అత్తిపల్లి శివప్రసాద్‌రెడ్డి, ఓ. మల్లికార్జున రెడ్డి, న్యాయవాది ప్రసాద్, భక్తులు ఉన్నారు.

## బాలాత్రిపుర సుందరి దేవి అలంకారంలో నాగవరపమ్మ



**కోవూరు, సెప్టెంబరు 24 ప్రభాతవార్త :** కోవూరులోని ప్రధాన రహదారిలో వెలసి ఉన్న గ్రామ దేవత నాగవరపమ్మ దేవ స్థానంలో నవరాత్రి ఉత్సవాలు ఘనంగా సాగుతున్నాయి. బుధవారం ప్రాతఃకాలమునే అమ్మవారికి ఆలయ ప్రధాన అర్చకులు విశ్వ నాథం సుబ్బరామయ్య ఆధ్వర్యంలో అభిషేక పూజలను నిర్వహించారు. అనంతరం అమ్మవారికి పూలంగి సేవ కార్యక్ర మాలను కన్నుల పండువగా చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా వడ్డిపాలెం గ్రామస్తులు వ్యవ హరించారు. ఈ సందర్భన్ని పురస్కరించుకుని ఆలయాన్ని విద్యుద్దీపాలతో అత్యంత వైభవంగా చేపట్టారు. అనంతరం వడ్డెర సంఘం నాయకులు తురకా భాస్కర్, బెల్లంకొండ విజయ్, రాపూరు కుమార్, బెల్లంకొండ గోపి,ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఘనంగా చేపట్టారు.ఈ కార్యక్రమంలో నిర్వాహక కమిటీ అత్తిపల్లి శివప్రసాద్‌రెడ్డి, పి. మల్లికార్జున్‌రెడ్డి, జి. ప్రసాద్, తదితరులు ఉన్నారు.

## ఘనంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు



**కోవూరు, సెప్టెంబరు 24 ప్రభాతవార్త :** కోవూరులోని బుద్ధి వారి వీధిలో వెలసి ఉన్న శ్రీ రామలింగ చాముండేశ్వరి మహా దేవి దేవస్థానంలో దసరా ఉత్సవాల సందర్భంగా బుధవారం అమ్మవారు పసుపు కుంకుమ అలంకారంలో భక్తులకు దర్శన మిచ్చారు.ఆలయాన్ని విద్యుద్దీపాలతో అత్యంత వైభవంగా అలం కరించారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా ఎం. రామ్మూర్తి, కన్నా శ్రీని వాసు లు, గిద్దలూరి వెంకట నాగేశ్వరరావులు వ్యవహరించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు పట్టిపల్లి రాధాకృష్ణ శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి సాంప్రదాయ బద్ధంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వచ్చిన భక్తులకు ప్రసాద వితరణ కార్యక్రమాన్నిచేపట్టారు. దేవాంగసంక్షేమ అధ్యక్షులు పిచ్చిక మధు సూదన్‌రావు, ప్రధానకార్యదర్శి భువనగిరిమల్లికార్జునరావు, సభ్యులు, ఉన్నారు.

## శ్రీ గాయత్రి దేవి అలంకారంలో రాజరాజేశ్వరి



**కోవూరు, సెప్టెంబరు 24 ప్రభాతవార్త :** కోవూరులోని పాటూరు రోడ్డులో వెలసి ఉన్న రాజరాజేశ్వరీ అమ్మ వారి దేవస్తానంలో నవ రాత్రి మహోత్సవాలు బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆలయ ప్రదాన అర్యకులు గూడలి మనోహర్‌శర్మ ఆధ్వర్యంలో అమ్మ వారికి అభిషేక పూజలు నిర్వహించారు. ఈ ఉత్సవాలను పురస్కరించుకుని ఆలయాన్ని విద్యుద్దీపాలతో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూలంగి సేవ, పల్లకి సేవ కార్యక్రమాలను కన్నులపందువగా నిర్వహించారు బుధవారం అమ్మవారు గాయత్రిదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రామానికి ఉభయకర్తలుగా అమెరికాలో ఉంటున్న కలికి దీప -ప్రేమ్‌చరణ్ దంపతులు, అనుపల్లి నవీన్-మృదుల దంపతులు వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక ధర్మకర్తలు ఆలూరు శ్రీనివాసులురెడ్డి,, అనిల్‌కుమార్‌రెడ్డి, డాక్టర్ స్వరూప్‌కుమార్ రెడ్డి, భక్తులు ఉన్నారు.

## అన్నపూర్ణ అలంకారంలో కన్యకా పరమేశ్వరి



**కోవూరు, సెప్టెంబరు 24 ప్రభాతవార్త :** కోవూరు రైల్వే రోడ్డు ప్రాంతంలో వెలసి ఉన్న కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో శరన్నవరాత్రి ఉత్సవాలు ఘ నంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా బుధవారం ప్రాత:కాలమునే అమ్మవారికి ఆలయ ప్రధాన అర్యకులు నందకిషోర్ స్వామి ఆధ్వర్యంలో మాన్యాస పూరక రుద్రాభిషేక పూజలు సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. అనంతరం మహిళా భక్తులచే లలితా సహస్ర పారాయణం చేపట్టారు. బుధవారం అమ్మవారు అన్న పూర్ణ అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమానికి ఉభయ కర్తలుగా దివంగత మెంటా సంజీవరాయుడు భార్య సుశీలమ్మ వారి కుటుంబ సభ్యులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ వెంకటేశ్వర్లు , కార్యదర్శి రమేష్‌బాబు, కోశాధికారి ఎం. రమేష్‌బాబు, హరి, సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, , పెద్ద సంఖ్యలో ఆర్యవైశ్య మిత్రమండలి సభ్యులు ఉన్నారు.

## కాలువలపై ఎలాంటి నిర్మాణాలు చేపట్టవద్దు కమిషనర్ వై. ఓ.నందన్



**నెల్లూరు కార్పొరేషన్, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త:** నెల్లూరు నగర పాలక సంస్థ కమిషనర్ పారిశుధ్యపనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక గ్రాండ్ ట్రంకు రోడ్డు ప్రాం తంలో బుధవారం పర్యటించారు. డ్రైను ప్రజలకు కమిషనర్ సూ చించారు. డ్రైను కాలువలను ఆక్ర మిస్తూ చేపట్టిన మెట్లు, ర్యాం పులు వంటి ఇతర నిర్మాణాలు పూడికతీతకు అడ్డంకి ఉంటే తప్పనిసరిగా తొలగించి వేస్తామని కమిషనర్ హెచ్చరించారు. డ్రైను కాలువలలో క్రమం తప్పకుండా పూడికతీత పనులను చేపట్టి వాహనదారులకు, పాదాచా రులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా 24 గంటల్లోపు సిల్టును తొలగించాల్సిందిగా శానిటేషన్ విభాగం అధికారులను కమిషనర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో నెల్లూరు నగరపాలక సంస్థ శానిటేషన్ విభాగం అధికారులు, వార్డు సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో శ్రీ అన్నపూర్ణాదేవి అలంకారం



**కావలి, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త:** కావలి శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానము నందు శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా బుధవారం శ్రీ అన్నపూర్ణాదేవి అలంకారంలో భక్తులకు దర్శనం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా అర్చకులు అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు కనువిందు కలిగించారు. ఉదయం నుండి సాయంత్రం వరకు కుంకుమార్చన, మహా మంగళ హారతి, సంస్కృతిక కార్యక్రమాలు తదితర కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లను చేపట్టడం జరిగింది అమ్మవారిని దర్శించుకోవడానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయాన్ని రకరకాల పుష్పాలతో,విద్యుత్ దీపాలతో ప్రత్యేకంగా అలంకరించడం జరిగింది.

## అన్నపూర్ణ అలంకారంలో శ్రీఆర్యవైశ్య మహాలక్ష్మీ అమ్మవారు



**బుచ్చి సెప్టెంబర్ 24 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం కాశీపాళెంలోని శ్రీ ఆర్యవైశ్య మహాలక్ష్మమ్మ అమ్మ వారి సన్నిధిలో జరుగు తున్న శరన్నవరాత్రి వేడుకలలో భాగంగా అ మ్మవారు అన్నపూర్ణా దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు పెద్దఎత్తున అమ్మవారిని దర్శించుకొని తీర్ద ప్రసాదాలు స్వీకరించారు. ఉభయకర్తలుగా కీర్తిశేషులు సరాబు పెంచలయ్య శ్రేష్టి జ్ఞాపకార్దం భార్య విజయలక్ష్మీ, కుమారులు శ్రీనివాస రావు, భర్య సౌమ్య, డాక్టర్ శ్రీదర్, డాక్టర్ కళ్యాణి వ్యవహరించారు.పూలంగిసేవ, తోమాల సేవ నిర్వహించారు. అనంతరం ప్రసాద వితరణ చేశారు. కార్యక్రమాలను ఆలయ అద్యక్షులు బండారు వేణుగోపాల్ శ్రేష్ఠి, దేవస్థానం పాలక వర్గ సభ్యులు గౌరవ అద్యక్షులు సరాబు సీతయ్య, మొగళ్లూరి వెంకటశేషయ్య, తిరివీధి రాధాకృష్ణయ్య, అద్యక్షులుబండారు వేణుగోపా ల్,ఉపాధ్యాక్షులు గాదంశెట్టి శ్రీనివాసులు, చిన్ని వెంకట రమణయ్య (సివిఆర్ ) కార్యదర్శి సరాబు వెంకటనాగేశ్వరరావు, సహాయ కార్యదర్శులు కూరపాటి శశికుమార్,బల్లాని వెంకటరామయ్య, కోశాధికారిఅమర్తలూరు రాజారమేష్, ఉపకోశాధికారి సరాబునాగేంద్ర ప్రసాద్,కమీటి సభ్యులుకార్యక్రమాలను పర్యవేక్షించారు

## విజయ గణపతి ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన

### భూమి పూజ చేసిన కోటంరెడ్డి బాలకృష్ణారెడ్డి దంపతులు



**నంగం సెప్టెంబర్ 24 ప్రభాతవార్త** సంగం మండలంలోని పడమటి పాళెం గ్రామంలోని మహాలక్ష్మమ్మ ఆలయం ప్రాంగణంలో విజయ గణపతి ఆలయ నిర్మాణానికి అత్యంత భక్తి శ్రద్దల నడుమ శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు.

కార్యక్రమ నిర్వాహకులుగా కోటంరెడ్డి బాలకృష్ణారెడ్డి,కోటంరెడ్డి పద్మజా, గ్రామస్తులు వ్యవహరించారు. పూజా కార్యక్రమాలను ఆలయ అర్చకులు పిరాట్ల వెంకటేశ్వర్లు శర్మ నిర్వహించారు. గణపతి పూజ, స్వస్తివాచనం, ఆదిత్య ఆది నవగ్రహ మండపారాధన, పంచ పాలకుల పూజ అష్ట దిక్పాలక పూజ,వాస్తు పురుష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు తీర్ద ప్రసాదాలు అంద చేశారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కోటంరెడ్డి బాలకృష్ణారెడ్డి మాట్లాడుతు మహాలక్ష్మమ్మ ఆలయం తమ పూర్వికులు,గ్రామస్తులు నిర్మాణం చేయడం జరిగిందని చెప్పారు.అయితే ఈ ఆలయ ప్రాంగణలో విజయ గణపతిని కూడా ప్రతిష్టిస్తే బాగుంటుందని ఆలయ నిర్మాణానికి శ్రీకారం చుట్టడం జరిగిందని అన్నారు. ఈకార్యక్రమంలో జడ్‌పిటిసి మెంబర్ రావు లక్ష్మీ,ప్రసాద్,కనుమూరు సుధాకర్‌రెడ్డి, పంచాయితీ రాజ్ డి.ఇ సుధాకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ ఉద్యోగి ఇంట్లో దొంగతనం

### - 8 లక్షలు విలువ చేసే బంగారం, వెండి వస్తువుల అపహరణ





**కోవూరు, సెప్టెంబరు 24 ప్రభా తవార్త :** తాళం వేసిన ఇల్లు చూ శారంటే ఇక అంతే.. గుర్తు తెలియని దొంగలు పట్టణాల్లో తిరుగాడుతూ ఎ క్కువ కాలం తాళాలు వేసిన ఇళ్లనే లక్ష్యంగా పెట్టుకుని దొంగతనాలు చేస్తున్నారు. ఒకవైపు సూదూర ప్రాం తాలకు వెళ్లే వారు ఎల్‌హెచ్ఎంఎస్ యాప్‌ను నమోదు చేసుకోవాలని పదే పదే పోలీసులు సూచిస్తున్నా ఆ దిశగా ప్రజలెవ్వరూ ముందుకు సా గుతున్న దాఖలాలు లేవు. ఫలితంగా కోవూరు పంచాయతీ పరిధిలోని చావిడి వీధి ప్రాంతంలో రిటైర్డ్ ట్రా న్స్‌కో ఉద్యోగి మూర్తిరాజు చంద్రశేఖర్‌రావు ఈ నెల 15వ తేది అత్యవసర పని నిమిత్తం హైదరాబాద్‌కు వెళ్లి బుధవారం తిరిగి వచ్చాడు. ఈ సమయంలో ఇంటి తలుపులు తెరచి ఉండడం, లోపల అంతా బెడ్‌రూమ్ తాళాలు పగలగొట్టి చిందర వందరగా పడవేయడంతో వెంటనే కోవూరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ నేప థ్యంలో కోవూరు సీఐ వి. సుధాకర్‌రెడ్డి, క్లూస్ టీం బృందం సభ్యులు చంద్ర శేఖర్‌రావు నివాసంకు వెళ్లి వేలిముద్రలు సేకరించే పనిలో పడ్డారు. వారం రోజుల్లో ఈ దొంగతనం ఎప్పుడు జరిగిందో పూర్తిగా తెలియరాలేదు. సుమారు 8 లక్షలు విలువ చేసే బంగారం, వెండి అపహరించుకుపోయినట్లు ఈ మేరకు బాధితుడు కోవూరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ప్రస్తుతం దసరా సెలవుల సందర్భంగా విహారయాత్రలకు, సుదూర ప్రాంతాలకు వెళ్లే వారు తప్పనిసరిగా ఎల్‌హెచ్ఎంఎస్ యాప్‌లో నమోదు చేసుకుంటే అటువంటి వారి ఇళ్లపై గస్తీతో పాటు నిఘా కెమెరా కూడా ఉంటుందన్నారు. ఈ కారణంగా దొంగతనాలను అరికట్టేందుకు అవకాశం ఉంటుందని, దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రజలు పోలీస్ శాఖకు సహకరించాలన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యా ప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

## శ్రీ కనకదుర్గ దేవి ఆలయంలో శ్రీ లలితత్రిపుర సుందరీ దేవి అలంకారం



**కావలి, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త:** కావలి రైల్వే స్టేషన్ దగ్గర ఉన్న శ్రీ కనకదుర్గ అమ్మవారి దేవ స్థానం నందు శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా బుధవారం శ్రీ లలితత్రిపుర సుందరీ దేవి అలం కారంలో భక్తులకు దర్శనం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా ప్రధాన అర్చకులు పాగొండ మోహన స్వామి సహకారంతో గోనుగుంట భవాని ప్రసాద్ అమ్మవారిని ప్రత్యే కంగా అలంకరించి భక్తులకు కను విందు కలిగించారు. ఉదయం నుండి సా యం త్రం వరకు శ్రీ కనకదుర్గదేవికి అభిషేకాలు హోమాలు,అర్చనలు తదితర కార్యక్ర మాలను చేపట్టడం జరిగింది.ఆలయ బాధ్యులు పల్లపు మోహన్,కమిటీ సభ్యులు భక్తులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయడంజరిగింది అమ్మవారిని దర్శించుకోవడానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించడం జరిగింది.

## శ్రీ బాలా త్రిపుర సుందరి గా దర్శనమిచ్చిన కన్యకాపరమేశ్వరి అమ్మవారు



**నెల్లూరు, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త విద్య** శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మూడవరోజు బుధవారం శ్రీ కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో అమ్మవారు శ్రీ బాలా త్రిపుర సుందరిఅలంకారంలో భక్తులకి దర్శనమిచ్చారు. దేవస్థానం చైర్మన్ కోటగురుబ్రహ్మం దేవస్థానం కార్యనిర్వాహక అధ్యక్షులు శేగుషణ్ముఖరావుల పర్యవేక్షణలో అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు జరిగాయి. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారి అ లంకారాలను చూసి తరించారు. సాయంత్రం వివిధ సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా శ్రీలక్ష్మి ృ శ్రీనివాస కోలాట బృందం వారి ఆధ్వర్యంలో కోలాటాలు, హరివిల్లు క్రియేషన్స్ సంస్థ వారి ఆధ్వర్యంలో జాన పద నృత్యాలు వైభవంగా నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమాలకు ఉభయ కర్త లుగా శేగు షణ్ముఖరావు, వాణి, మహేంద్ర కుమార్, రాజ్యలక్ష్మి ృ, మహాలక్ష్మి ృ, భా వన, శ్రీ షన్ముగా బ్రోకర్స్ వారు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ప్రధాన కార్యదర్శి నిచ్చెనమెట్ల చిరంజీవి, కోశాధికారి ఒమ్మిన జనార్ధన్‌రావు, ఉపా ధ్యక్షులు వేముల ప్రసాద్, జాయింట్ సెక్రెటరీ మునగా వెంకటేశ్వర్లు, గౌరవ సలహా దారులు ఎంపీ ఆంజనేయులు కమిటీ సభ్యులు రాజా హజరత్‌బాబు, వాయుగుండ్ల బ్రహ్మయ్య, కొల్లిపాకుల సురేష్‌బాబు, తన్నీరు కిషోర్‌కుమార్, పొదమాల రమేష్, దర్శి వెంకట జయప్రకాష్, చాటకొండ వెంకటేశ్వర్లు, పైడా కృష్ణప్రియ పాల్గొన్నారు

## సిల్ట్ ఎత్తివేత పనులను క్రమంతప్పకుండా చేపట్టాలని కమిషనర్



**నెల్లూరు కార్పొరేషన్, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త:** నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై ఓ నందన్ పారిశుధ్య నిర్వహణ పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక 46వ డివిజన్ ఇందిరా భవన్ రోడ్డు పరిసర ప్రాంతాలలో బుధవారం పర్యటించారు. డ్రైను కాలువల పూడికతీత, సిల్ట్ ఎత్తివేత పనులను క్రమం తప్పకుండా చేపట్టాలని శానిటేషన్ విభాగం అధికారులను కమిషనర్ ఆదేశించారు. ఇందిరా భవన్ రోడ్డు లోని అన్నా క్యాంటీన్ ను కమిషనర్ సందర్శించి ప్రజలకు అందుతున్న ఆహార నాణ్యతను తనిఖీ చేశారు. నిర్దేశించిన ప్రమాణాలను క్యాంటీన్ నిర్వాహకులు తప్పనిసరిగా పాటించాలని కమిషనర్ చూపించారు. అనంతరం స్థానిక కనకమహాల్ కూడలి సమీపంలోని అనధికార భవన నిర్మాణ ప్రాంగణాన్ని పట్టణ ప్రణాళిక విభాగం అధికారులతో కలిసి కమిషనర్ పరిశీలించారు.ఈ కార్యక్రమంలో నెల్లూరు నగర పాలక సంస్థ పట్టణ ప్రణాళిక విభాగం, ఇంజనీరింగ్, శానిటేషన్ విభాగాల అధికారులు, వార్డు సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.